వాలీబాల్ టోర్నీని విజయవంతంగా నిర్వహించాలి : డీఈఓ

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నీని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా విద్యాశాఖాధికారి రవీందర్ అన్నారు. త్వరలో రాజాపూరర్ లోని జెడ్పీహెచ్ఎస్ లో నిర్వహించనున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-17 రాష్ట్రస్థాయి బాల, బాలికల వాలీబాల్ టోర్నీ ప్రొసిడింగ్స్ ను శుక్రవారం జిల్లా కేంద్రంలోని మెయిన్ స్టేడియంలో ఫిజికల్ డైరెక్టర్ వడెన్నకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర, జాతీయస్థాయి క్రీడాపోటీల నిర్వహణలో జిల్లాకు మంచి గుర్తింపు ఉందన్నారు. క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ టోర్నీని పకడ్బందీగా నిర్వహించాలని కోరారు. జిల్లా క్రీడాకారులు క్రీడల్లో ప్రతిభచాటి రాష్ట్ర, జాతీయస్థాయికి ఎదగాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఎస్ జీ ఎఫ్ కార్యనిర్వాహక కార్యదర్శి రమేశ్ బాబు, సహాయ కార్యదర్శి వేణుగోపాల్, టిజీ పెటా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రూమర్ల నిరంజన్, పెటాటీఎస్ జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ గౌడ్, పీడీ, పీఈటీలు సూర్యప్రకాశ్ రావు, బాల్ రాజు, నిరంజన్ రావు, మొయిన్, కృష్ణయ్య, శారదబాయి, ఉమాదేవి, మేరిపుష్ప, అరుణ జ్యోతి, గీత తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఆశ వర్కర్లు వినతి



మహమ్మదాబాద్: హక్కుల కోసం సమ్మె చేస్తున్న ఆశ వర్కర్లు చేపట్టిన సమ్మె 12వ రోజుకు చేరింది.తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవాలని శుక్రవారం మండల కేంద్రం లోని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డికి ఆశ వర్కర్లు వినతిపత్రం అందజేశారు.ఆశ వర్కర్లు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్న సరే ప్రభుత్వంగానీ, అధికారులు గాని పట్టించుకోవడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. తాము చేయాల్సిన పనులు పాటు ఇతరాత్రా వెట్టి చాకిరి పనులు చేయించుకుంటూ చాలిచాలని వేతనం ఇస్తున్నారని తెలిపారు. విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. కార్యక్రమంలో పద్మ, రమాదేవి, పరమేశ్వరి, భారతమ్మ, వెంకమ్మ మౌనిక, కృష్ణమ్మ నీరటి లక్ష్మి పాల్గొన్నారు.

అరణ్య రోదన

- పాతవారిని వదలి కొత్తవారికే అవకాశం
- చేజారిపోనున్న నాయకులు
- కలహాల కాపురంగా మారిన కాంగ్రెస్
- తలలు పట్టుకుంటున్న అదిష్టానం
- కొత్తవారికే ప్రాధాన్యత ఇస్తున్నట్లు సమాచారం
- టికెట్ రాకుంటే రెబల్‌గానైనా పోటీ సిద్ధం అంటున్న అసమ్మతి
- అదిష్టానం వైఖరిపై బగ్గుమంటున్న పార్టీ శ్రేణులు

నవతెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 14 నియోజకవర్గాలు ఉన్నాయి. షాద్‌నగర్ రంగారెడ్డికి, కొడంగల్ వికారాబాద్ జిల్లాలో కలిశాయి. మిగితా 12 నియోజకవర్గాలు ఐదు జిల్లాలో ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రం వచ్చిన కాంగ్రెస్ ఉనికి ప్రశ్నార్థకంగా మారిన సమయంలోనే కొత్తరక్తాన్ని ఎక్కించి ప్రజలలో నిలబెట్టింది.1018 ఎన్నికల తర్వాత బలమైన ప్రతి పక్షంగా నిలబెట్టారు. అయితే టీఆర్ఎస్‌ను డీకొట్టే నాయ కులు కావాలంటూ...గెలుపు గుర్రాల పేరుతో కొత్తవారికి అవకాశాలు ఇస్తున్నారు. 2023 డిసింబరులో జరిగే ఎన్నికల్లో పాత వారిని పక్కన బెట్టి కొత్తవారికి అవకాశం ఇవ్వడం కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా 2014లో కల్వకుర్తి నుండి పోటీ చేసి ఓడిపోయిన వంశీచంద్‌రెడ్డి నియోజకవర్గాన్ని వదలి డిల్లీకే పరిమితం అయ్యారు. దీంతో అవశాన దశలో కాంగ్రెస్‌కు కొత్త రక్తాన్ని ఎక్కించి ప్రజలో నిలబెట్టన ప్రముఖ ఎన్ఆర్ఐ ఐక్యత పౌండేషన్ చైర్మెన్ సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డిని పార్టీ మోసం చేస్తావుంది. సొంత డబ్బులతో అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల మద్యన నిలిచిన సుంకిరెడ్డిని కాదని ఇప్పుడు తాజా ఎమ్మెల్సీ కాసిరెడ్డి నారాయణరెడ్డికి అవకాశం కల్పించడం పట్ల నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గం నుంచి మాజీ ఎమ్మెల్యే నాగం జనార్ధన్‌రెడ్డి కాంగ్రెస్ నుంచి టికెట్ ఆశిస్తున్నారు. ఇతను బీఆర్ఎస్ నియంతృత్వ పాలనపై అనేక ఆందోళణలు చేశారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై ఆయన కోర్టు గుమ్మం సైతం ఎక్కారు. నామరూపాలు లేని పార్టీని ఇప్పుడు బీఆర్ఎస్‌కు దీటుగా నిలబెట్టాడు. అయితే ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో కూచుకుళ్ల రాజేశ్‌రెడ్డికి టికెట్ ఇస్తారనే ప్రచారం జరుగుతుండటంతో వీరి అనుచరులు ఆందోళణ వ్యక్తం చేస్తున్నారు. వారం రోజుల క్రితం పార్టీలోకి వస్తే.. టికెట్ ఎలా ఇస్తారని విమర్శల అస్త్రం ఎక్కుపెడుతున్నారు. కొల్లాపూర్ నుంచి మాజీ మంత్రి బీఆర్ఎస్ నాయ కులు నెల రోజుల క్రితం కాంగ్రెస్‌లో చేరారు. గత మూడు ఏళ్లగా కాంగ్రెస్‌లో ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసిన చింతలపల్లి జగదీశ్వర్‌రావును కాదని ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన జూపల్లికి అవకాశం కల్పించడం వల్ల ఈ ప్రాంత ప్రజలు గుర్రుగా ఉన్నారు. వనపర్తి నియోజకవర్గం నుంచి మాజీ మంత్రి చిన్నారెడ్డి మూడు దశాబ్దాలుగా కాంగ్రెస్‌లో ఉండి అనేక మంత్రి ,పార్టీ పదువులు నిర్వహించారు. ఇప్పుడు ఇతనికి గాకుండా ఎంపిపి మేఘారెడ్డి అకవాకాశం ఇస్తున్నారు. దీంతో నియోజక వర్గంలో కాంగ్రెస్ శ్రేణులు నిరాశాలో ఉన్నారు.గద్వాల జిల్లాలో కాంగ్రెస్ నుంచి డీసీసీ అద్యక్షులు పటేల్ ప్రభాకర్‌రెడ్డి టికెట్ ఆశించారు. ఇటీవల బీఆర్ఎస్ కు రాజీణామీ చేసి కాంగ్రెస్‌లో చేరిన గద్వాల జడ్పీ చైర్మెన్ సరిత తిరుపతయ్యకు అవకాశం ఇవ్వ నున్నారు. దీంతో సీనియర్ కార్యకర్తలు నాయకులు ఆమేకు వ్యతిరేకంగా కూటమి కడుతున్నారు. నారాయణ పేట నుండి శివకుమార్‌రెడ్డిని కాదని ఎర్ర శేఖర్‌కు అవకాశం ఇవ్వనున్నారు.గతంలో శివకుమార్‌రెడ్డి పోటీ చేసి స్వల్ప ఓట్లతో ఓడిపోయారు. ఈసారి గెలుస్తా మన్న దీమా ఉండగా టికెట్ ఇతరులకు ఇవ్వడంతో ఖంగు తిన్నారు. మక్తల్ నుంచి గత కొంత కాలంగా బీసి సామా జిక వర్గానికి చెందిన నారాయణపేట డీసీసీ అధ్యక్షులు వాకిట శ్రీహరిని కాదని కొత్తకోట సిద్దార్థరెడ్డికి అవకాశం ఇస్తున్నారు. ఇక్కడ అతి పెద్ద సామాజిక వర్గానికి చెందిన వాకిట శ్రీహరిని వేరే అతనికి అవకాశం ఇవ్వడంతో బీసీలు పూర్తిగా వ్యతిరేకంగా మారే అవకాశాలు ఉన్నాయి. ఇక మహబూబ్‌నగర్ నియోజ వర్గం నుండి అనేక మంది ఆశావాహులు ఉన్నారు. ప్రధానంగా 30 ఏళ్ల గా కాంగ్రెస్ బలోపేతం చేయడానికి కృషి చేస్తున్న సంజీవ్‌ముదిరాజ్ కాదని ఓసి సామాజిక వర్గానికి చెందిన ఇటీవల పార్టీలో చేరిన యెన్నం శ్రీనివాస్‌రెడ్డికి అవకాశం ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఇదే నిజమైతే రానున్న కాలంలో కాంగ్రెస్ పార్టీ గడ్డు పరిస్థితులు ఎదురుకునే అవకాశాలు ఉన్నాయి. ఇక జడ్చర్ల అనిరుద్‌రెడ్డి షాద్‌నగర్ వీర్లపల్లి శంకర్, అలంపూర్ సంపత్‌కుమార్, అచ్చంపేట వంశీకృష్ణ, దేవరకద్ర మేఘారెడ్డికి అవకాశం ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. అయితే సీనియర్లను విస్మరిస్తే.. మంచి ప్రజా బలం కల్గిన వ్యక్తులను సైతం ప్రజలు ఓడించే అవకాశాలు ఉంటాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.



త్వరలో ఎన్నికల నోటిఫికేషన్ రానున్న తరుణంలో కాంగ్రెస్‌లో సీట్ల రగడ ముదురుతోంది. మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడానికి అహర్నిషలు కృషి చేసిన వారికి అదిష్టానం మొండిచేయి చూపుతోంది. ఇతర పార్టీలో టికెట్లు రానివారిని పార్టీలో చేర్చుకొని అభ్యర్థిత్వాన్ని ఖరారు చేస్తే... తమ బవిష్యతు ఏమటిని సీనియర్ నాయకులు ప్రశ్నిస్తున్నారు. గెలుపు గుర్రాల పేరుతో వంచన చేస్తే.. అసలుకే మోసం వస్తుందని హెచ్చరిస్తున్నారు. ప్రజల కోసం పనిచేసిన మేము ప్రజలకే జవాబుదారిగా అదిష్టానాన్ని ఉంటామని హెచ్చరిస్తున్నారు.

మిస్టర్ ఇండియాకు అండగా నిలుస్తాం : మంత్రి

నవ తెలంగాణ మహబూబ్ నగర్



మిస్టర్ ఇండియాగా గెలిచి వచ్చే నెలలో జరిగే మిస్టర్ గ్లోబల్ టైటిల్ కోసం పోటీపడుతున్న హైదరాబాద్ కు చెందిన యువకుడు జాసన్ డైలాన్ బ్రెట్పీలియాన్ కు అన్ని విధాల అండగా ఉంటామని రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఇటీవలే గోవాలో జరిగిన రుబారు మిస్టర్ ఇండియా- 2023 టైటిల్ పోటీలో విజయం సాధించిన నేపథ్యంలో జాసన్ తన తల్లితండ్రులు రూప్ చందన, వాలెంటీన్ బ్రెట్పీలియాన్ లతో కలిసి మహబూబ్ నగర్ లో శుక్రవారం క్యాంప్ ఆఫీస్ లో మంత్రిని కలిశారు. దేశవ్యాప్తంగా అనేక మంది పోటీ పడినా ఫైనల్ పోరులో గెలిచి తెలంగాణ పేరు నిలబెట్టి మిస్టర్ ఇండియాగా నిలిచినందుకు జాసన్ ను మంత్రి అభినందించారు. థాయిలాండ్ లో జరుగనున్న మిస్టర్ గ్లోబల్ టైటిల్ పోరు కోసం వెళ్లేందుకు ఆర్థికంగా చేయూతను అందిస్తామని ఆయన వెల్లడించారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత క్రీడల్లో తెలంగాణ దూసుకుపోతోందని మంత్రి వెల్లడించారు.జాసన్ మిస్టర్ వరల్డ్ పోటీల్లోనూ టైటిల్ కైవాసం చేసుకుని రాష్ట్రానికి దేశానికి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ సందర్భంగా జాసన్ ను మంత్రి సన్మానించారు. మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ అందిస్తున్న సహకారానికి మిస్టర్ ఇండియా జాసన్ కృతజ్ఞతలు తెలిపారు.

పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం

హన్వాడ :మండల పరిధిలోని కొత్తపేట దాచేపల్లి టంకర గుడిమల్యాపూర్ రామ్ నాయక్ తండ బుద్దారం కారం తాండ సల్లోనిపల్లి హన్వాడ గ్రామాలలో రాష్ట్ర ఎక్సైజ్ క్రీడా శాఖ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఏర్పాటుచేసిన సమావేశాల్లో మాట్లాడారు తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని అన్నారు గత పాలకులు ఏ గ్రామంకి వెళ్లి చూసినా అభివృద్ధి అనేది ఆ మెడ దూరంలో ఉందని అన్నారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు తాగునీరు సాగునీరు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ఆసరా పించన్లు తదితర పథకాలే కాక ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చి ప్రజలను ఆర్థికంగా ఎదిగేందుకు తోడ్పాటు అందించామని అన్నారు ఇంట్లో వ్యక్తి చనిపోతే ఆ కుటుంబం రోడ్డున పడే అవకాశం ఉందని అన్నారు దీనిని గత పాలకులు గుర్తించలేదన్నారు. నేడు ఏ కుటుంబం రోడ్డున పడకుండా ఒక కుంట భూమి ఉంటే వారికి ఐదు లక్షల రూపాయలు ఇచ్చి ఆ కుటుంబాన్ని ఆదుకుంటున్నామని అన్నారు తెలంగాణలో చేపట్టిన సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శమని అన్నారు పక్క రాష్ట్రాల ప్రజలు తెలంగాణ రాష్ట్రంలో మమ్మల్ని కలపాలని ఆసక్తి చూపుతున్నారని అన్నారు ఎన్నికల సమయంలో కొందరు వచ్చి ఏవేవో మాటలు చెబుతారని అన్నారు అలాంటి వారి మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు ఏ కష్టం వచ్చినా నేనున్నానని అందర్నీ ఆదుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలరాజ్ జెడ్పిటిసి విజయనిర్మల రమణారెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్ గౌడ్ నాయకులు మాజీ జెడ్పిటిసి నరేందర్ సింగిల్ విండో వైస్ చైర్మన్ కృష్ణయ్య గౌడ్ ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు ఎంపీడీవో ధనుంజయగౌడ్, తహసీల్దార్ కిష్టనాయక్ అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఓబీసీ విభాగాన్ని గ్రామస్థాయిలో బలోపేతం చేయాలి

- జిల్లా కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ కే.రాజా బాలచందర్ గౌడ్

నవతెలంగాణ - మహబూబ్ నగర్

కాంగ్రెస్ పార్టీ ఓబీసీ విభాగాన్ని గ్రామస్థాయిలో బలోపేతం చేయాలని జిల్లా కాంగ్రెస్ ఓబీసీ విభాగం చైర్మన్ రాజా బాలచందర్ గౌడ్ (కేబీఆర్ గౌడ్) అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో శుక్రవారం జిల్లాస్థాయి ఓబీసీ విభాగం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయంలో ఓబీసీ విభాగం కీలకపాత్ర పోషించాలన్నారు. ఇప్పటికే అన్ని మండలాల్లో ఓబీసీ విభాగం మండల అధ్యక్షులను నియమించడం జరిగిందన్నారు.ప్రతి మండల అధ్యక్షులు తమ పరిధిలో గ్రామాల ఓబీసీ కమిటీలను త్వరతగతిన పూర్తి చేయాలని కోరారు.రానున్న ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఏఐసీసీ అగ్రనాయకురాలు సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించాలని కోరారు. మహబూబ్ నగర్ పట్టణ ఓబీసీ విభాగం అధ్యక్షుడు బండి మల్లేశ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర ఓబీసీసెల్ ఉపాధ్యక్షులు టీసీ. శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఖాజామైనొద్దీన్, బాల్‌రాజు, నారాయణపేట నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విద్యాసాగర్ గౌడ్, మండలాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

మిడ్జిల్ : మండలంలోని వాడియాల గ్రామానికి చెందిన మణెమ్మ కడుపు నొప్పితో బాధపడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు.మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డల విజయ్ కుమార్ రూ. ఐదు వేలు ఆర్థిక సాయం స్థానిక నాయకులు విజయ్ కుమార్‌కు సమాచారం అందజేయడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాము, రమేష్ ,మల్లేష్, కుటుంబ సభ్యులకు అందజేశారు.

104 ఉద్యోగులు మోకాళ్లపై కూర్చుని నిరసన

మహబూబ్ నగర్ : 104 ఉద్యోగుల రిలే నిరాహార దీక్షలు 4 రోజు చేరిన సందర్భంగా మోకాళ్లపై కూర్చుని నిరసన తెలిపారు. శుక్రవారం టీటీడీ కల్యాణ మడపం దగ్గర జరిగిన కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కమిటీ నాయకులు కిల్ గోపాల్, పట్టణ సీఐటీయూ కార్యదర్శి చంద్రకాంత్ జిల్లా భావన నిర్మాణ కార్మికులు అధ్యక్షులు గాలేన్న సంఘీభావం తెలిపారు. ప్రభుత్వం వెంటనే వీరి డిమాండ్లను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మెడిల్ హెల్త్ యూనియన్ ఉపా అధ్యక్షులు విజయ వర్ధన్ రాజు సమ్మెకు కొనసాగించారు. ఈ కార్యక్రమంలో 104 జిల్లా అధ్యక్షులు సుభాష్ చందర్ కార్యదర్శి వేణు. శేఖర్,రమాదేవి సుజాత, వెంకటేశ్వర్ రెడ్డి, రాములు, ఇసమ్మయల్, భీమేష్, ఉద్యోగులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తలను దూషించడం నీకు తగదు

బాలానగర్ : ఎన్నికలు దగ్గర పడుతున్న దృష్ట్యా జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కాంగ్రెస్ కార్యకర్తల పైన విలుచుకుపడడం దూషించడం తగదని, వచ్చే ప్రభుత్వం మాదేనని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ నాయక్ అన్నారు. శుక్రవారం బాలానగర్ మండల కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గురువారం మూతి ఘనపూర్ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడానికి వచ్చిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గ్రామంలో ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదని కాంగ్రెస్ కార్యకర్తలు ప్రశ్నించగా వారిపైన దుర్భాషలు మాట్లాడటం తగదని వారన్నారు. తమ పార్టీ అభ్యర్థి అనిరుద్ రెడ్డి గెలుస్తారని స్థానికుడని వారు అన్నారు. బాలనగర్ మండలంలో 37 గ్రామపంచాయతీలలో ఎన్నికల అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించినప్పుడు ఆయా గ్రామాల సర్పంచ్లతో మాట్లాడిస్తున్నాడా లేదు ఆయన ఒక్కడే మాట్లాడడం ప్రారంభించడం తగదాన్ని స్థానికులకు కూడా అవకాశం ఇవ్వాలని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి ఒకరు చేరితే 100 మంది చేరుతున్నట్లు పత్రికలో రాయించుకోవడం తగదాని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మా తడాఖా ఏందో చూపిస్తామని వారన్నారు విలేకరుల సమావేశంలో పలువురు ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

గండీడ్ మండలాన్ని వికారాబాద్ జిల్లాలో కలపాలి

గండీడ్ : మండలాన్ని వికారాబాద్ జిల్లాలో కలపాలని శుక్రవారం పరిగి ఎమ్మెల్యే మహేశ్ రెడ్డికి ఉద్యోగ సంఘాల నాయకులు వినతి పత్రం అందించారు. ఆర్థికంగా రాజకీయంగా ఉద్యోగ పరంగా అన్ని రంగాల్లో వెనుకబడి పోతున్నామని,గండీడ్ మండలాన్ని వికారాబాద్ జిల్లాలో కలపాలని వికారాబాద్ జిల్లాలో కలిపినప్పుడే మేమందరము ఆర్థికంగా రాజకీయంగా ఉద్యోగ పరంగా అన్ని రంగాల్లో ఎదగడానికి అవకాశం ఉంటుందన్నారు. అనంతరం పరిగి ఎమ్మెల్యే మహేశ్ రెడ్డి మాట్లాడుతూ.గండీడ్ మండలాన్ని వికారాబాద్ జిల్లాలో కలపడానికి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని ఉద్యోగ సంఘాల నాయకులకు హామీ ఇచ్చారు.వికారాబాద్ జిల్లాలో గండీడ్ మండలం ఉంటేనే అభివృద్ధి సాధ్యమని వారు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి ఎంపీపీ మాధవి,వైస్ ఎంపీపీ ఈశ్వరయ్యగౌడ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెంట్యా నాయక్, మహమ్మదాబాద్ మండల అధ్యక్షుడు బిక్షపతి,పిఆర్ టియు మండల అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి,కేశవులు,గోవర్ధన్,నిరుద్యోగులు, కార్యకర్తలు రామచంద్రారెడ్డి, బాలవర్ధన్ రెడ్డి, మైపాల్ గౌడ్, బోడి వెంకటయ్య, వికారాబాద్ జిల్లా సాధన సమితి సభ్యులు వెంకటయ్య, రాములు, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

దళితుల అభ్యున్నతికి కృషి

నవతెలంగాణ - జడ్చర్ల

దళితుల అభ్యున్నతికి కృషి చేస్తామని అంబేద్కర్ ఆశయాలతో ముందుకు సాగుతామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. జడ్చర్ల లో అంబేద్కర్ కళాభవన్ ప్రారం భోత్స వంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి. స్వరాష్ట్రంలో దళితులకు సంక్షేమ పథకాలు.అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పడిందని, స్వరాష్ట్రంలో దళితులకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. జడ్చర్ల పట్టణంలో నిర్మించిన నియోజకవర్గ అంబేద్కర్ కళాభవన్ ను ప్రజాప్రతి నిధులతో కలిసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రారంభించారు.కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, దళిత సంఘం నాయకులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

నవతెలంగాణ -గండీడ్

మండల కేంద్రంలో శుక్రవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన బతుకమ్మ చీరల పంపిణీ,కేసీఆర్ స్పోర్ట్స్ సామాగ్రి పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరిగిఎమ్మెల్యే మహేశ్ రెడ్డి హాజరయ్యారు.అనంతరం వారు మాట్లాడుతూ,గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రతి దసరా పండుగకు ఆడపడుచులకు అండగా బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు.అనంతరం పగిడ్యాల గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం ప్రారంభోత్సవం,పంచాంగల్ తండాలో గ్రామ పంచాయతీ భవనానికి భూమిపూజ, క్రీడా ప్రాంగణం భూమి పూజ, చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మాధవి,జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి ఎంపీడీవో రూపేందర్ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెంట్యా నాయక్,సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోపాల్,రైతుబంధు అధ్యక్షులు గోపాల్, వివిధ గ్రామాల సర్పంచులు, వనజ కరుణాకర్ రెడ్డి, అన్నసారం రాణి, చంద్రకళ నరేష్, రాజు నాయక్, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కష్ట జీవుల పిల్లల ఆకలి తీర్చేందుకు సీఎం అల్పాహార పథకం

- జిల్లాలో 83,522 మందికి అల్పాహార
- రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

పేదలు, కష్టజీవుల పిల్లలకు ఇళ్లల్లో ఉదయమే అల్పాహారం చేయటం కష్టమని గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి పాఠశాల విద్యార్థులకు సీఎం అల్పాహార పథకాన్ని ప్రవేశపెట్టారని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలు, సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ పథకంలో భాగంగా మహబూబ్ నగర్ జిల్లాలో 83,522 మందికి అల్పాహారాన్ని నిరంతర అందించనున్నట్లు ఆయన వెల్లడించారు. శుక్రవారం అయన జిల్లా కేంద్రంలోని మోడల్ బేసిక్ ఉన్నత పాఠశాలలో "ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ... రాష్ట్రంలో పాఠశాల విద్యార్థులకు అల్పాహారంతో పాటు, మధ్యాహ్న భోజన పథకాన్ని అందిస్తున్నామని, ఇంత గొప్ప కార్యక్రమం దేశంలో ఎక్కడా లేదని అన్నారు. జిల్లాలో మూడు నెలల కిందటే అక్షయపాత్ర ద్వారా అల్పాహార పథకం ప్రారంభించామన్నారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని పాఠశాల విద్యార్థులకు ఒకేసారి లక్ష మందికి అల్పాహారం, భోజనం సరఫరా చేసే విధంగా కిచెన్ సైతం నిర్మించినట్లు తెలిపారు. ఇది పూర్తి హైజినిక్ కండిషన్లో ఏర్పాటుచేసి బ్రేక్ ఫాస్ట్ అందిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా దీనివల్ల అతిపేదలు, కష్టాల్లో ఉన్నవారు పొద్దున్నే పనుల నిమిత్తం బయటకు వెళ్లినప్పుడు పిల్లలకు అల్పాహారం అందించలేని వారికి ఇది ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. దీనివల్ల పిల్లల ఆరోగ్యాలు కూడా బాగుంటాయన్నారు. వారంలో ప్రతిరోజు వివిధ రకాల నాణ్యతతో కూడిన అల్పాహారాన్ని విద్యార్థులకు అందించడం జరుగుతుందని తెలిపారు. 5చాలీచాలని జీవితాలతో మూడు పూటలా తిండి దొరకని పిల్లల ఆరోగ్యలకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. మోడల్ బేసిక్ ఉన్నత పాఠశాలలో 50 లక్షల రూపాయలతో పనులు చేపట్టడం జరిగిందన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలలకు తాగునీరు, విద్యుత్తు, రోడ్ల సౌకర్యం, టాయిలెట్లు కల్పించామని అన్ని ఏర్పాట్లు చేశామని మంత్రి వెల్లడించారు..జిల్లా ఎస్పీ కే నరసింహ, స్థానిక సంస్థల ఇంచార్జి అదనపు కలెక్టర్,డి ఆర్‌డిఓ యాదయ్య జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్, మున్సిపల్ చైర్మన్ కెసి నర్సింహులు, ముడా చైర్మన్ గంజి వెంకన్న, రైతుబంధు జిల్లా అధ్యక్షులు గోపాల్ యాదవ్, జిల్లా గొర్రె కాపరుల సంఘం అధ్యక్షులు శాంతయ్య యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు రాజేశ్వర్, పాఠశాల విద్యా కమిటీ అధ్యక్షులు ఆనంద్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు నారాయణ గౌడ్, రఘురాంరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, టీచర్లు వెంకటరెడ్డి, బాసిథ్, శ్రీనివాసులు, సీఎంవో బాలు యాదవ్ పాల్గొన్నారు.



జడ్చర్ల : మార్నింగ్ టిఫిన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి. జడ్చర్ల కోడుగల్ గ్రామంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మార్నింగ్ బ్రేక్ ఫాస్ట్ స్కీం కార్యక్రమాన్ని మహబూబ్‌నగర్ కలెక్టర్ శ్రీ జి రవి నాయక్ తో కలిసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ మేరకు కోడుగల్ జడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు అల్పాహారం అందజేశారు. విద్యార్థులకు బలవర్ధకమైన ఆహారాన్ని అందించడమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ ఈ పథకాన్ని ప్రారంభించినట్లు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి బ్రేక్ ఫాస్ట్ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఆశల సమ్మె



మిడ్జిల్ : ఆశా వర్కర్లకు కనీస వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని ఆరోగ్య భీమా 10 లక్షలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తల సమ్మెలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి జడ్చర్ల కల్వకుర్తి ప్రధాన రహదారిపై రాష్ట్రరోకో ధర్నా నిర్వహించారు.కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సుగుణ,శిరీష ,నర్మదా, విజయలక్ష్మి ,చంద్రకళ, శోభ ,రాజేశ్వరి ,రాధిక ,సుజాత, యాదమ్మ ,లక్ష్మమ్మ ,స్వర్ణలత, తిరుపతమ్మ ,లక్ష్మి, పాల్గొన్నారు.

హన్వాడ: ఆశా కార్యకర్తలు చేపట్టిన నిరవధిక సమ్మె 12వ రోజుకు చేరింది ధర్నాను ఉద్దేశించి ఆ సంఘం అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మీ విజయలక్ష్మి పుష్ప మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరుతో పేద విద్యార్థులకు మేలు

మహమ్మదాబాద్ : ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పేద విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని నూతనంగా మంజూరైన ప్రభుత్వ జూనియర్ కళాశాలను ప్రారంబి ంచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మహమ్మదాబాద్ మండలానికి జూనియర్ కళాశాల మంజూరు తో పెద విద్యార్థులకు ఎంతో ప్రయోజనం జరుగుతుందని, అన్ని సౌకర్యాలతో ఎంపీసీ, బైపిసి,సీఈసీ, హెచ్ఇసి గ్రూపులతో తరగతులు నిర్వహించారు.ఉమ్మడి మండలంలో విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని లబ్ది పొందాలని అన్నారు.

- చేవెళ్ల ఆరోగ్య రథం ప్రారంభం

ఉచిత వైద్య శిబిరం ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ. శుక్రవారం జడ్పీహెచ్.ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి చేవెళ్ల ఆరోగ్య రతన్ ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఎంపీ రంజిత్ రెడ్డి తన సొంత ఖర్చులతో చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని ఉచిత వైద్య అందించాలని ఉద్దేశంతో చేవెళ్ల ఆరోగ్య రతన్ ప్రతి మండలానికి పంపడం జరుగుతుందని ఈ ఆరోగ్య రతన్ ప్రజలకు అన్ని రకాల వైద్య పరీక్షలు చేసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాధవి, జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్, మాజీ ఎంపీపీ శాంతి రంగ్య,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బిక్షపతి,సర్పంచులు పార్వతమ్మ, వెంకటరామ్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, శమంతకమణి,రఘు యాదవ్, నీలేష్,ఎంపిటిసి గూళ్ళ చెన్నయ్య,నాయకులు రాజేశ్వర్, ప్రభాకర్ రెడ్డి, దిడ్డికాడి గోపాల్, రాజు గౌడ్,వేణు గౌడ్ ముక్కల్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరల పంపిణీ

నవతెలంగాణ - బాలానగర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సీఎం కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దసరా పండగ కానుకగా శుక్రవారం రాజాపూర్ మండలంలోని ఉమ్మడి దొండ్లపల్లి సెగ్మెంట్ టిఆర్ఎస్ పార్టీ యువనేత శ్రీ చించోడ్ అభిమన్యు రెడ్డి ఆధ్వర్యంలో కుత్నేపల్లి-బోడగుట్ట గ్రామ పంచాయతీ లో, చోక్కంపెట్ గ్రామ పంచాయతీ లో, దొండ్లపల్లి గ్రామ పంచాయతీలో, రాఘవపూర్ గ్రామ పంచాయతీ లో, కొర్రతండా గ్రామ పంచాయతీలాల్లో ఆడపడుచులకు బతుకమ్మ చీరల పంపిణీ చేశారు.కార్యక్రమంలో కుత్నేపల్లి సర్పంచ్ సేవ్యనాయక్, చోక్కంపెట్ సర్పంచ్ కృష్ణయ్య, రాఘవపూర్ సర్పంచ్ శ్రీనివాస్, కొర్రతండా సర్పంచ్ హన్యా నాయక్, దొండ్లపల్లి సర్పంచ్ లక్ష్మీదేవి రంజిత్ గౌడ్, ఉప సర్పంచ్లు రాజు నాయక్, బోయనిలమ్మ యాదమ్మ ప్రియాంక చిరంజీవి, వార్డు మెంబెర్స్, గ్రామ కో ఆప్షన్స్ మెంబెర్స్, టిఆర్ఎస్పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు. .

రాజాపూర్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దసరా పండగ కానుకగా బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం పండగలను తలపించేలా ఆడపడుచులకు రాష్ట్రవ్యాప్తంగా బతుకమ్మ చీరల పంపిణీ చేశారు. నేడు రాజాపూర్ మండలంలోని ఉమ్మడి దొండ్లపల్లి సెగ్మెంట్ పార్టీ యువనేత శ్రీ చించోడ్ అభిమన్యు రెడ్డి ఆధ్వర్యంలో కుత్నేపల్లి-బోడగుట్ట గ్రామ పంచాయతీ లో, చోక్కంపెట్ గ్రామ పంచాయతీలో, దొండ్లపల్లి గ్రామ పంచాయతీలో, రాఘవపూర్ గ్రామ పంచాయతీ లో, కొర్రతండా గ్రామ పంచాయతీలాల్లో ఆడపడుచులకు బతుకమ్మ చీరల పంపిణీ చేపట్టారు. కార్యక్రమంలో కుత్నేపల్లి సర్పంచ్ సేవ్యనాయక్, చోక్కంపెట్ సర్పంచ్ కృష్ణయ్య, రాఘవపూర్ సర్పంచ్ శ్రీనివాస్, కొర్రతండా సర్పంచ్ హన్యా నాయక్, దొండ్లపల్లి సర్పంచ్ లక్ష్మీదేవి రంజిత్ గౌడ్, ఉప సర్పంచ్లు రాజు నాయక్, బోయనిలమ్మ, యాదమ్మ, ప్రియాంక చిరంజీవి, వార్డు మెంబెర్స్, గ్రామ కో ఆప్షన్స్ మెంబెర్స్, పాల్గొన్నారు.

మిడ్జిల్ : రాజకీయాలకు అతీతంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అర్హులైన పేదలందరికీ సంక్షేమాలు అందించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందని ఎంపీపీ బరిగెల సుదర్శన్ జెడ్పిటిసి శశిరేఖ బాలు అన్నారు. శుక్రవారం మండలంలోని బోయిన్పల్లి ,మల్లాపూర్, కొత్తూరు, వెలుగొమ్ముల,అయ్యవారిపల్లి, ,కొత్తపల్లి,చిల్వేరు,గ్రామాల్లో ఆయా గ్రావ వాల సర్పంచ్లతో కలిసి బతుకమ్మ చీరలు లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు జంగా రెడ్డి,ఆయా గ్రామాల సర్పంచులు నారాయణ రెడ్డి,రాధిక ప్రతాప్ రెడ్డి,అంజమ్మ బాలస్వామి,సునీత నరసింహ రెడ్డి,సంయుక్తారాణి జైపాల్ రెడ్డి,లింబ్యా నాయక్, ఎంపీటీసీ రాజా రెడ్డి, ఏపిఎం రాందాస్ నాయక్, యాదమ్మ డైరెక్టర్ రాములు,ఉప సర్పంచ్ శేఖర్, మల్లేష్,సోషల్ మీడియా మండల అధ్యక్షులు మంద భీమ్ రాజ్, పార్టీ నాయకులు గోపాల్ ముదిరాజ్,జగన్ గౌడ్,సురేష్, సత్యం, జంగయ్య, వెంకటయ్య ,శ్రీనివాసులు,బబుల్ రెడ్డి,సాయిలు, లక్ష్మారెడ్డి, రాములు, కృష్ణయ్య,రాజు,ఆంజనేయులు,వెంకటయ్య యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
వనపర్తి
శనివారం | అక్టోబర్ 07. 2023 | www.navatelangana.com

మృతుని కుటుంబాలకు అండగా ఉంటాం

- నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్త వంగూర్ ప్రమోద్ రెడ్డి

నవతెలంగాణ- పెబ్బేరు

మృతుని కుటుంబానికి ఎల్లవుడు అండగా ఉంటామని నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్త వంగూర్ ప్రమోద్ రెడ్డి భరోసాను ఇచ్చారు. పెబ్బేరు మండల పరిధిలోని కంచిరావు పల్లి గ్రామంలో శుక్రవారం మంగురాయి మహేష్ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్త వంగూర్ ప్రమోద్ రెడ్డి మృతుని నివాస గృహం వద్దకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం ను అందచేశారు . కండ్ల ముందు ఉంటూ అకాల మరణం చెందడం వారి కుటుంబ సభ్యులకు తీరని లోటు అని భగవంతుడు వారికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట గ్రామ బీఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

అల్పాహార పథకంతో విద్యావ్యవస్థలో మరో విప్లవం ప్రారంభం

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

నవతెలంగాణ- వనపర్తి రూరల్

అల్పాహార పథకంతో విద్యావ్యవస్థలో మరో విప్లవమని ప్రారంభమైందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని 18 వ వార్డు నందు గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హరిజనవాడలో సీఎం అల్పాహార పథకాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉదయం పూట విద్యార్థులకు అల్పాహారం పథకంతో విద్య వ్యవస్థలో మరో విప్లవం ప్రారంభమైందని ఆయన అన్నారు తల్లిదండ్రులు ఉదయాన్నే వ్యవసాయం కూలి పనులకు వెళ్లడం ద్వారా పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు ఉపవాసంతో ఉండకుండా ఉండేందుకు గాను తెలంగాణ రాష్ట్రం లోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఈనెల ఐదు నుంచి సీఎం అల్పాహార పథకాన్ని అమలు చేసిందని ఇందులో భాగంగా శుక్రవారం హరిజనవాడ హైస్కూల్లో జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ జెడ్పి చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి ప్రజా ప్రతినిధులు అధికారులు ఈ అల్పాహార పథకాన్ని ప్రారంభించారు. విద్యార్థులు స్వచ్ఛమైన నీటిని తాగేందుకుగాను ప్రజా వైద్యశాల డాక్టర్ ఎల్ మురళీధర్ డాక్టర్ శారద దంపతులు ఓ ఆర్ ప్లాంట్ ను వితరణ చేశారు ఈ ప్లాంట్ ను మంత్రి చేతుల మీదుగా ప్రారంభించారు అనంతరం మంత్రి విద్యార్థులతో కలిసి



అల్పాహారం తీసుకున్నారు నేటి నుండి అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఉదయం పూట విద్యార్థులకు అల్పాహారం అందించే పథకం ముఖ్య ఉద్దేశం వివరించారు. వనపర్తి జిల్లా చిన్నమందడి గ్రామంలో ఒకరోజు ప్రభుత్వ పాఠశాలలో ఇద్దరి విద్యార్థులు స్పృహ తప్పి పడిపోయారని, అక్కడ యువత దానికి గల కారణం గమనించారు గృహ కోల్పోవడానికి గల కారణం తెలుసుకుంటే ఆ విద్యార్థులు ఉదయం అల్పాహారం తీసుకోకుండా వచ్చినట్లు తెలిసింది. ఆ గ్రామంలో ప్రతిరోజు పాఠశాలలో ఉచిత అల్పాహారం ప్రారంభించగా నన్ను ముఖ్య అతిథిగా ఆహ్వానిం చారని మంత్రి తెలిపారు రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలలో అల్పాహారం అందిస్తే బాగుంటుందని ఆ రోజు నేను అనుకున్నామని అయితే అప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి మధ్యలో ఈ పథకం ఉన్నట్లు వెల్లడించారు ప్రభుత్వ విద్యా వ్యవస్థ ఎంతో బలాపేతం అయిందని ప్రభుత్వ పాఠశాలలో మన ఊరు మనబడి కింద మౌలిక వసతులు కల్పించినందున విద్యార్థుల హాజర శాతం విద్య నాణ్యత పెరిగిందని ఆయన అన్నారు విద్యా వ్యవస్థను వైద్య వ్యవస్థను బలేపేతం చేసి నాణ్యమైన ఉచిత విద్య వైద్య సేవలు అందిస్తే ప్రజలకు ఆర్థిక భారం పూర్తిగా దూరం అవుతుందని ఆయన అన్నారు. రాజకీయాల సైతం ఉన్నత విద్యావంతులు ఉంటే సమాజం బాగుపడుతుందని ప్రపంచంలో ఏ దేశంలో లేని ఒక సమస్య కేవలం భారతదేశం లో ఉంది అదేంటంటే దీనిని విద్యార్థుల నుండి సమాధానం రాబట్టారు దీనికిగాను ఎనిమిదో తరగతి ఇంగ్లీష్ మీడియం విద్యార్థిని నజీర కుల వ్యవస్థ అనే సమాధానం ఇవ్వడంతో మెచ్చుకొని ఆమెకు వెయ్యి రూపాయల నగదు బహుమతి ప్రధానం చేశారు. అనంతరం అక్కడి మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో ఉదయం పూట అల్పాహార ం అందించనున్నట్లు తెలియజేశారు పాఠశాలకు ఓవర్ ప్లాంట్ వితరణ చేసినందుకు ప్రజావాదేశాల దంపతులకు మంత్రి జిల్లా కలెక్టర్ సన్మానించారు ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ ఆర్ లోక్ నథ్ రెడ్డి అదనపు కలెక్టర్ ఎస్ తిరుపతిరావు డీఈవో నరహరి మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పలుస రమేష్ గౌడ్, గ్రంథాలయ చైర్మన్ లక్ష్మయ్య 18 వ వార్డు కౌన్సిలర్ గంధం సత్యమ్మ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర పజాప్రతినిధులు అధికారులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

ఎర్రగట్టుపై కరువైన అధికారుల పర్యవేక్షణ

- అనుమతుల పేరుతో అక్రమ రవాణ...

నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలం అజ్జకొలు గ్రామ శివారులోని ఎర్రగట్టుపైన అధికారుల పర్యవేక్షణ కరువైంది.గట్టు నుండి మట్టిని తరలించేందుకు కొందరు అనుమతులను తీసుకున్నప్పటికి కూడా ఇష్టారాజ్యంగా అక్రమంగా రవాణ చేస్తూ ఉండటాన్ని అధికారులు చవిచూడలేకపోతున్నారు.ఉదయం పది గంటలకు మట్టిని తరలించాలి కానీ.. ఏడు గంటల నుండే మొదలై సాయంత్రం ఏడు గంటల వరకు నడుపుతున్నట్లు కొందరు విమర్శలు గుప్పిస్తున్నారు.అధికారులు చూయించిన దగ్గర కాకుండా ఇతర ప్రదేశంలో హిటాచితో మట్టిని తవ్వడం జరుగుతుందని వెల్లడిస్తున్నారు.గతంలో విత్తన బంతులను చల్లి చెట్ల పెంపకంపై చొరవ తీసుకున్న అధికారుల శ్రమ బూడిద పాలైనట్లు... మిషన్లతో అక్కడున్న చెట్లను తొలగించి మట్టిని తరలిస్తున్నారని ఆరోపిస్తున్నారు.అధికారులు అక్కడి ప్రాంతాన్ని సందర్శించి మట్టి రవాణపై పర్యవేక్షణ చేయాలని లేకపోతే అక్రమార్కుల చేతిలో ఎర్రగట్టు ఆవిరైపోతుందని చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు వాపోతున్నారు.

నేరాల నిర్మూలనకే నాకబందీ

నవ తెలంగాణ- వనపర్తి రూరల్

జిల్లా ఎస్పీ రక్షితమూర్తి ఆదేశానుసారం వనపర్తి జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో డిఎస్పి ఆనంద రెడ్డి ఆధ్వర్యంలో నాకాబందీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లో నందు 24 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారని 68 వాహనాలను ఎలాంటి పత్రాలు లేని వాటిని సీజ్ చేశామని తెలిపారు. 54 ద్విచక్ర వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుండా ఉన్న వాటిని సీజ్ చేశామన్నారు. ఈ సందర్భంగా డిఎస్పి ఆనంద రెడ్డి మాట్లాడుతూ అదుపులోకి తీసుకున్న వాహనాలను సంబంధిత పోలీస్ స్టేషన్లో ఒరిజినల్ డాక్యుమెంట్స్ చూపించి తమ యొక్క వాహనాలను తీసుకువెళ్లాలని ఆయన ఆదేశించారు నేరాల నిర్మూలల కొరకే ప్రజల రక్షణ ప్రజల భద్రతాభావం కల్పించ డం గురించె ఈ నాకాబంది కార్యక్రమం నిర్వహించామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై నిత్యం వాహన తనిఖీలు చేపట్టి చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు.

రవాణా రంగ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ - వనపర్తి రూరల్

రవాణా రంగ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయరని ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఉషన్న అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏవో కు ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కోట్లాదిమంది కార్మికులు రవాణా రంగంలో పనిచేస్తున్నారని వారంతా స్వయం ఉపాధి మీద ఆధారపడి పని చేస్తున్నారని వీరులు చదువుకున్న యువకులే ఎక్కువ శాతం ఉన్నారని వీరికి ఎలాంటి సంక్షేమ పథకాలు లేవని వీరికి వెల్ఫేర్ బోర్డులు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు కార్మికుల మేడను ఉరుతాడు లాంటి మోటార్ వాహనం చట్టం 2019 ని సవరించాలన్నారు. ఓలా ఊబర్లకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వమే ఆన్లైన్ యాప్ ఏర్పాటు చేయాలని ఈ వినతి పత్రం ద్వారా మీ నుండి కేంద్ర ప్రభుత్వానికి తెలియజేయాలని వారన్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో స్థానికంగా కార్మికులకు జనసాంద్రత ఉండే చోట అడ్డాలు ఏర్పాటు చేసి మౌలిక సౌకర్యాలు కల్పించాలని వారికి ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో పనిచేసే డ్రైవర్లకు జీవో ఎంఎస్ నెంబర్ 25 ప్రకారం వేతనాలను పెంచాలని తెలంగాణ పబ్లిక్ మరియు ప్రైవేటు ట్రాన్స్పోర్ట్ వర్కర్ ఫెడరేషన్ ఫెడరేషన్ జిల్లా కమిటీ కోరుతుందని వారన్నారు రవాణా రంగ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని మోటార్ వాహన చట్టం 2019 సోమరించాలని ఓలా ఉబర్ పోస్టర్కు ప్రత్యామ్నా యంగా ప్రభుత్వమే ఆన్లైన్ యాప్ ఏర్పాటు చేయాలని కార్మికులు కోరినచోట అడ్డాలు ఏర్పాటు చేయాలన్నారు. పెరిగిన పెనాల్టీలను తగ్గించాలని ప్రమాద బీమా సౌకర్యం 10 లక్షలు ఇవ్వాలని అరులైన ప్రతి రవాణా రంగా కార్మికులకు డబ్బులు పెట్టడం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో భీముడు చంద్రయుడు శ్రీను ఎల్ల స్వామి చంద్రయ్య మన్యం తదితరులు పాల్గొన్నారు

స్వచ్ఛతను పాటించేందుకు అండర్ డ్రైన్ ఏర్పాటు

మదనాపురం : గ్రామంలో స్వచ్ఛతను పాటించేందుకు అండర్ డ్రైన్ ఏర్పాటు చేస్తున్నట్లు సర్పంచ్ వాకిట బ్రహ్మమ్మ సత్యం అన్నారు.మదనాపురం మండలంలోని అజ్జకోలు గ్రామంలో శుక్రవారం నాడు సర్పంచ్ వాకిట బ్రహ్మమ్మ సత్యం నాయకులతో భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ రామకృష్ణ రెడ్డి, డైరెక్టర్ కుర్వ నరసింహులు, రైతు కో ఆర్డినేటర్ రాములు గౌడ్, వార్డ్ సభ్యులు చంద్రమ్మ, నాయకులు పరుశరామ్ రెడ్డి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్‌కు పూర్వ వైభవం తీసుకురావాలి :ఎమ్మెల్యే



ఆత్మకూరు : ఆత్మకూర్ పూర్వ వైభవం తీసుకురావాలసిన అవసరం ఉన్నదని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. ఆత్మకూరు పట్టణంలో మండల పరిషత్ కార్యాలయం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి కి ఆత్మకూరు పట్టణ మరియు పరిసర గ్రామాల ప్రజల యొక్క గత కొంతకాలం నుంచి ఆశిస్తున్న రెవెన్యూ డివిజన్ గురించి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డికి ప్రజాప్రతినిధులు ఆత్మకూర్ రెవిన్యూ డివిజన్ పై వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత బుధవారం రాష్ట్ర మంత్రి హరీష్ రావు మక్తల్ కు వచ్చిన సందర్భంలో విషయం మాట్లాడడం జరిగిందని, జిల్లా కలెక్టర్ కు కూడా ప్రతిపాదనలు పంపమని ఆదేశాలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ప్రతిపాదన పూర్తయిన తర్వాత డిక్లరేషన్ ప్రకటిస్తామని ఆయన తెలిపారు.అందుకు అందరు సహకరించాలని అదేవిధంగా ఆత్మకూరు నియోజకవర్గం కూడా కావాలని ,చేయవలసిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఆత్మకూర్ పూర్వ వైభవం తీసుకురావాలసిన అవసరం ఉన్నదని ఆయన పేర్కొన్నారు. ఇట్టి విషయం మంత్రి నిరంజన్ రెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డి కి చెప్పడం జరిగిందనీ అన్నారు. కొత్త నియోజకవర్గాల ఏర్పాటు కింద ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వం తీసుకు వెళ్లినట్లు పేర్కొన్నారు. దయచేసి అందరూ సహకరించాలని, కరెస్పాండెంట్ చేయాలని కోరారు. మాట ఇచ్చినము అంటే తప్పకుండా చేస్తామని హామీ ఇచ్చారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-ఉప్పునుంతల

మండలం పెద్దాపురం గ్రామంలో బీఆర్ఎస్‌కు చెందిన కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి శుక్రవారం కాంగ్రెస్‌లోకి చేరారు. మాజీ ఎమ్మెల్యే డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ వంశీకృష్ణ వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పెద్దాపూర్ గ్రామం నుండి పార్టీలోకి చేరినా వారిలో వార్డ్ మెంబర్ మధుసూదన్ రావు, కాంట్రాక్టర్ మధుసూదన్ రావు, కొత్త వెంకటేశ్వరరావు, తోళ్ళ తిరుపతయ్య యాదవ్, బండ్ల తిరుపతి యాదవ్, కోడెల శ్రీశైలం కోడెల మల్లయ్య, తోళ్ళ రేణయ్య, గొల్ల బాలస్వామి, గొల్ల హుస్సేన్, తోళ్ళ నర్సయ్య ఉన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాల కాలంలో అధికారంలో ఉన్నటువంటి బిఆర్ఎస్ పార్టీ ప్రజలను మోసం చేయడం తప్ప ఏమాత్రం అభివృద్ధి చేయలేదు.. అచ్చంపేట నియోజకవర్గం లో వలసవాదులకు చరమగీతం పాడి స్థానిక%శీ%గా మన అచ్చంపేటను మన అభివృద్ధి చేసుకుందాం అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన డిక్లరేషన్లు వరంగల్ డిక్లరేషన్ హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ చేవెళ్ల ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ తో పాటుగా ప్రధాన ముఖ్యమైన ఆరు గ్యారెంటీ స్కీం లను కూడా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున బూత్ స్థాయి వరకు తీసుకెళ్లి ప్రజలకు వివరిస్తూ వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వంలో ఈ ఆర్ గ్యారంటీలలో అమలు చేస్తుందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రంగినేని శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు కట్ట అనంతరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత నర్సింహా రావు, తిప్పర్తి నరసింహారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట్ గౌడ్, తెలంగాణ ఉద్యమ నాయకుడు అడ్వకేట్ రాజేందర్, తిరుపతి గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రేణయ్య, ప్రధాన కార్యదర్శి కృష్ణ నాయక్, శేఖర్ గౌడ్, మగు లాల్ గౌడ్ , గోవర్ధన్ రెడ్డి,దాసర్ల పల్లి నర్సింహా రెడ్డి,నరేష్ యాదవ్, ప్రశాంత్ రెడ్డి, మల్ల రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, భాస స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పరిపాలన పరమైన లోపాలు లేకుండా ఎన్నికల విధులు నిర్వహించాలి : కలెక్టర్



వనపర్తి రూరల్ : పరిపాలనా పరమైన లోపాలు లేకుండా ఎన్నికల విధులు నిర్వహించాలని నోడల్ అధికారుల సమావేశంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అన్నారు ఈ సందర్భంగా ఆయన తన కార్యాలయంలో అధికారులతో మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో పరిపాలన పరమైన లోపాలు లేకుండా విధినిర్వహణలో చిత్తశు ద్ధితో పాల్గొనాలని ఎన్నికల నోడల్ అధికారులకు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ సూచించారు. సాధారణంగా విధులు నిర్వహించడం ఎన్నికల విధులు నిర్వహించడంలో తేడాలను గుర్తించి అప్రమత్తంగా బాధ్యతతో పని చేయాలని ఆయన కోరారు ఓటర్ల జాబితా తయారు చేయడం, పోలింగ్ స్టేషన్లలో అన్ని సౌకర్యాలు కల్పించడం, ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ లను కేటాయించడం, ఎన్నికల సిబ్బందిని పూర్తిస్థాయిలో శిక్షణ ఇచ్చి సిద్ధం చేయటం మొదలైనవి ఎన్నికల నిర్వహణలో ముఖ్యమైన బాధ్యతలుగా ఉంటాయన్నారు. నోడల్ అధికారులు ఎన్నికల కమిషన్ అందజేసిన సర్క్యులర్లను పూర్తిగా చదివి అవగాహన పరుచుకోవాలన్నారు. ఆర్ పి చట్టం 1950, 1951 గురించి అవగాహన తప్పక కలిగి ఉండాలని, ప్రస్తుతం ఉన్న సమయాన్ని వినియోగించు కోవాలని ఆయన కోరారు. ప్రతి పోలింగ్ స్టేషన్లో విద్యుత్, మంచినీరు, టేబుల్స్, కుర్చీలు, రాంపుల వంటి సౌకర్యాలు పూర్తిస్థాయిలో ఉండాలని పోలింగ్ స్టేషన్స్ అధికారి జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు పోలింగ్ విధులలో పాల్గొనటానికి అవసరమైన సిబ్బందిని ఆన్లైన్లో పూర్తిగా నమోదు చేయాలని కలెక్టరేట్ పరిపాలన అధికారిని కోరారు. ఎన్నికల సమయంలో అందే ఫిర్యాదులను ఎన్నికల కమిషన్ నిర్దేశించిన సమయంలోనే నివేదిక సమర్పించాలని కంప్లైంట్ మేనేజ్మెంట్ నోడల్ అధికారిని కోరారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నిబంధనల ప్రకారం ఎటువంటి లోపాలు లేకుండా జాగ్రత్తగా విధులు నిర్వహించేందుకు అవసరమైన సిబ్బందిని నియమించుకోవడం తో పాటు వారికి సరైన శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఓటరు ప్రలో భాలకు గురయ్యే ఎలాంటి చర్యలనైనా ఎదుర్కొ నేందుకు సిద్ధంగా ఉండాలని, సమస్యాత్మకమైన ప్రదేశాలను గుర్తించడం, మద్యం, డబ్బుల పంపిణీ, విషయంలో ఎన్నికల సమయంలో వచ్చే ఫిర్యాదులను అప్పటికప్పుడు చేదించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్నికల సమయంలో విద్యుత్ సరఫరాల లోపం కాకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను ఆయన ఆదేశించారు శాంతి భద్రతల విషయంలో పోలీసులు నిరంతరం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ ఎస్ తిరుపతి రావు పోలీస్ అధికారి ఆనంద రెడ్డి ఎన్నికలలో నియమించబడిన నోడల్ అధికారులు కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

' వెల్ఫేర్ బోర్డు నిధులను కార్మికుల సంక్షేమం కొరకు ఖర్చు పెట్టాలి '



నవతెలంగాణ వనపర్తి రూరల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు సంక్షేమ నిధులను కార్మికుల సంక్షేమ కొరకు ఖర్చు పెట్టాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వంగూరు రాములు అన్నారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయం లో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం జిల్లా అధ్యక్షుడు గంధం మదన్ అధ్యక్షతన తెలంగాణ బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా విశిత సాయి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీలో ప్రకటించిన ప్రకారంగా భవన నిర్మాణ కార్మికులకు ఓటర్ సైకిల్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు .అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం 250 కోట్ల బీసీ బందు కు అక్రమంగా నిధులను మళ్లిస్తుందని వారన్నారు కరోనాకాలంలో ఒక వెయ్యి ఐదు కోట్ల రూపాయల సివిల్ సప్లై కి తరలించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పుట్టాంజనేయులు జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నిక్సన్ టౌన్ కార్యదర్శి రాబట్ జిల్లా నాయకులు నరేందర్ నగేష్ చెన్నారం శ్రీను నందిమల్ల రాములు మన్నెం రత్నమయ్య, నరసింహ, గోవిందు, శారద, రాధిక శారద, వివిధ గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరలు పంపిణీ

వీపనగండ్ల : మండల పరిధిలోని గోవర్ధన గిరి గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర శుక్రవారం రోజు ఏపీఎం బుచ్చన్న, మండల మహిళా సమైక్య కార్యదర్శి శ్యామల, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజు నాయక్ బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : ఆత్మకూరు ,అమర చింత మండల కేంద్రాలలో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి వివిధ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఆత్మకూరు పట్టణంలోని మండల పరిషత్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ 51 చెక్కులను పంపిణీ చేశారు. అలాగే 625 గృహలక్ష్మి పథకం కింద మంజూరైన లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. రాష్ట్ర క్రీడా శాఖ వారు పంపిణీ చేసిన 24 క్రీడావస్తువులతో ఉన్న క్రీడా కిట్ లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ రాజు, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కౌన్సిలర్ నాగరాజు, జెడ్పిటిసి శివ రంజని, మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్, వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ కోటేశ్వర్, మండల టిఆర్ఎస్ అధ్యక్షులు రవికుమార్ యాదవ్, కౌన్సిలర్లు, ఎంపిటిసిలు ,వివిధ గ్రామాల సర్పంచులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

అమరచింతలో.. అమర చింత మండల



అమరచింత లో..

పరిధిలోని పామిరెడ్డి పల్లె సమీపంలో గల కేజీబీవీ పాఠశాలకు ఆదనపు గదుల నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది, అనంతరం జరిగిన కార్యక్రమంలో 630 మంది గృహలక్ష్మి కింద మంజూరు అయిన పత్రాలను లబ్దిదారులకు పంపిణీ చేశారు. మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దారు ఫేక్ చాంద్ పాషా, మున్సిపల్ చైర్మన్ నాగభూషణం గౌడ్, వైస్ చైర్మన్ గోపి, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ కాజా, కౌన్సిలర్లు, మండల టిఆర్ఎస్ అధ్యక్షులు రమేష్ ముదిరాజ్, వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

ఘనంగా వయోవృద్ధుల దినోత్సవం

నవతెలంగాణ వనపర్తి రూరల్

వయవృద్ధుల సంక్షేమానికి జిల్లా యంత్రాంగం అన్ని రకాల సేవలను అందిస్తుందని జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ వారికి భరోసాని ఇచ్చారు శుక్రవారం వయోవృద్ధల దినోత్సవాన్ని పురస్కరించి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రజావాణి హాల్లో సమావేశాన్ని నిర్వహించి వయవృద్ధులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్ మాట్లా డుతూ జిల్లాలోని వయోవృద్ధులకు అవసరమైన సేవలు అందించేందుకు వారి సమస్యలు తెలుసుకొని సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వయవృద్ధుల పిల్లలు తల్లిదండ్రుల నుండి ఆస్తి తీసుకొని వారి సంక్షేమం పట్టించుకోకుండా ఉంటే ఆ సమస్యను ఆర్డీవోకు ఫిర్యాదు చేస్తే పరిహారం ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. పిల్లలు మాట వినని పక్షంలో ఆస్తి తిరిగి తల్లిదండ్రుల పేరున మార్చే విధంగా ఆదేశాలు జారీ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.

ఎన్నికలు వస్తున్న సందర్భంలో పోలింగ్ స్టేషన్లో వయోవృద్ధులు దివ్యాంగులకు చక్రాల కుర్చీలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. 80 సంవత్సరాలు పైబడి లేదా నడవలేని దివ్యాంగుల వివరాలు ఇప్పటికే ఓటరు జాబితాలో మార్కింగ్ చేయడం జరిగిందని ఫారం 20 ద్వారా దరఖాస్తు చేసుకుంటే ఇంటి వద్దకే ఈవియం మిషన్ తీసుకువచ్చి రహస్య ఓటింగ్ చేయించుకొని వెళ్లడం జరుగుతుందన్నారు. ఎన్నికలకు ఐదు రోజుల ముందు దరఖాస్తు చేసుకోవచ్చని వారు తెలియజేశారు అనంతరం అదనపు కలెక్టర్ ఎస్ తిరుపతి రావు 80 సంవత్సరాలు పైబడిన 5 మంది వయవృద్ధులను శాలువాలతో ఆయన సత్కరించారు. ఇటీవల జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని వయవృద్ధులకు మెగా హెల్త్ క్యాంప్ పెట్టించి 50 మంది డాక్టర్లతో దాదాపు 292 మంది వృద్ధులకు వైద్య పరీక్షలు చేయించడం జరిగిందని వారికి చికిత్సలు చేయించడం పట్ల సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులు కలెక్టర్కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎస్ తిరుపతిరావు ఆర్డీవో పద్మావతి వైద్య ఆరోగ్యశాఖ డాక్టర్ రవిశంకర్ రెడ్ క్రాస్ సొసైటీ కాజా కుత్బుద్దిన్ సంక్షేమ శాఖ అధికారి రామ హేశ్వ ర్ రెడ్డి సీనియర్ సిటిజన్ ఫోరం నాయకులు తదితరుల పాల్గొన్నారు

ప్రభుత్వం స్పందించాలని ఆశా వర్కర్స్ రాస్తారోకో



వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలో ఆశ వర్కర్ల సమ్మె 12వ రోజుకు చేరుకుంది తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆశ వర్కర్లు వనపర్తి పట్టణంలోని మర్రికుంట దగ్గర రాస్తారోకో నిర్వహించారు ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ ,ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బుచ్చమ్మ సునీత నాయకులు చిట్టెమ్మ వినీల శ్యామల శ్రీదేవి మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు

వీపనగండ్ల : మండల కేంద్రంలో చౌరస్తాలో ఆశ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బస్టాండ్ చౌరస్తాలో మనవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు రాణి , రాధా,, శంకరమ్మ శివ పార్వతి, అనిత, పద్మ , అలివేల, అరుణ, సుజాత, పాల్గొన్నారు

మదనాపురం : ఆశా కార్యకర్తలకు ప్రభుత్వం పిక్సుడు వేతనాన్ని 18,000 ప్రకటించి సమస్యలను పరిష్కరించాలని అశాల మండల అధ్యక్షురాలు అనసూయ అన్నారు.మదనాపురం మండల కేంద్రంలో శుక్రవారం నాడు వారు సమ్మె చేపట్టారు. కార్యక్రమంలో జిలేఖ బేగం, మౌలానా,శారద, పద్మ,జ్యోతి,గౌరమ్మ, భాగ్యరాణి, సలీమ తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు : తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా 12వ రోజు పెబ్బేరు మండల కేంద్రం సుభాష్ చౌరస్తాలో ఆశా కార్యకర్తలు అరగంట పాటు రాస్తరోకో నిర్వహించి నిరసన చేశారు.కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు, తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు దేవమ్మ ఆశ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు జ్యోతి చెన్నమ్మ సువర్ణ చిన్నమ్మ సుల్తానా బేగం కృష్ణవేణి , జ్యోతి మహేశ్వరి ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

చిన్నంబావి : ఆశ వర్కర్లు తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని మండల కేంద్రంలో రాస్తారోకో చేశారు.

ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత స్థానానికి ఎదగాలి



రేవల్లి : ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత స్థానాలకు ఎదగాలని నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త వంగూరు ప్రమోద్ రెడ్డి అన్నారు. శుక్రవారం గోపాల్ పేట మండలంలోని మున్ననూర్ గ్రామంలో 343 మంది విద్యార్థులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తన స్వంత ఖర్చులతో ఉచిత బస్ పాస్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలకు రావాలంటే బస్సు సౌకర్యం లేక ప్రైవేటు వాహనాలను నమ్ముకుని విద్యార్థులు విద్యను అభ్యసించేందుకు వనపర్తికి వస్తున్నారని, విద్యార్థుల కోసం బస్సు ఏర్పాటు చేసేలా కృషి చేయాలని నాయకులు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారి దృష్టికి తీసుకువచ్చారు. బస్సు పాస్ ల సౌకర్యం ఉంటేనే అక్కడికి బస్సు వెళు తుందని గ్రహించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారు తన స్వంత డబ్బులతో విద్యార్థులకు బస్ పాస్ సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. మున్ననూరు, జయన్న తిరుమలాపురం, అప్పాయి పల్లి గ్రామాలకు ఉదయం సాయంత్రం విద్యార్థులకు ఇబ్బంది కాకుండా బస్సు వెళుతుందని ఆయన వివరించారు.జయ్యన్న తిరుమలాపురం గ్రామంలో 141 మంది మున్నూరు గ్రామంలో 146 మంది అప్పాయిపల్లి గ్రామంలో 59 మంది విద్యార్థులకు బస్సు పాసులను అందజేశారు.అనంతరం విద్యార్థులతో కలిసి బస్‌లో ఆయన ప్రయాణించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తిరుపతయ్య తదితర గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

ప్రమాదవశత్తు చెరువులో పడి ఒక వ్యక్తి మృతి

రేవల్లి : ప్రమాదవశత్తు చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన రేవల్లి మండల పరిధిలోని నాగపూర్ గ్రామంలో శుక్రవారం చోటుచేసుకున్నది.ఎస్సై శివకుమార్ తెలిపిన వివరాల ప్రకారం నాగపూర్ గ్రామానికి చెందిన గౌళ్ళ నరసింహ (65). వ్యక్తి అతనితో పాటు రెండు ఎద్దులు సుమారు ఐదున్నర గంటల సమయంలో నాగపూర్ గ్రామ చెరువులో నీటిని తాపడానికి తీసుకువెళ్తున్న క్రమంలో ప్రమాదవశత్తు మరణించారు. సంఘటన చుట్టుపక్కల వారు తెలుసుకొని పోలీసువారికి సమాచారం తెలిపారు. పోలీసు వారు వచ్చి సంఘటన స్థలాన్ని పరిశీలించి శవాన్ని వెలికి తీశారు.

నేడు మదనాపురంకు ఎమ్మెల్యే రాక

నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలంలో నేడు దేవరకద్ర శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి పర్యటించనున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బిట్లి యాదగిరి తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆయా గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేసి,డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రారంభిస్తారన్నారు.గృహలక్ష్మి ప్రొసీడింగులు,బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తారని వెల్లడించారు.ఉదయం తొమ్మిది న్నర గంటల నుండి సాయంత్రం ఆరు గంటల వరకు మండలంలో కార్యక్రమాలు జరుగుతాయని సూచించారు.మండలంలోని ప్రజాప్రతినిధులు,నాయకులు, లబ్ధిదారులు, కార్యకర్తలు,యువకులు,అభిమానులు, మహిళలు అత్యధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని యాదగిరి కోరారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహావిష్కరణ

నవతెలంగాణ వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా పరిధిలోని పెద్దమందడి మోజర్ల ఉద్యాన విశ్వవిద్యాలయంలో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహావిష్కరణలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విగ్రహావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణకు ఆయన ఎంతో సేవలందించారని తెలంగాణ గురించి హేళన చేస్తే మంత్రి పదవికి రాజీనామా చేసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజ ని తాను నమ్మిన సిద్ధాంతం కోసం చివరి వరకు నిలిచారని భారత స్వాతంత్రం కోసం నిజాం పాలనకు వ్యతిరేకంగా తొలి మలిదశ మొత్తం మూడు తరాల ఉద్యమాల్లో పాత్ర పోషించిన గనత కొండా లక్ష్మణ్ బాపూజీ దేనని ఆయన అన్నారు సమాజంలో భిన్న రంగాలలో మహనీయులు కొద్దిమంది ఉంటారు అని చరిత్రలో వారి పేర్లు శాశ్వతంగా నిలిచేలా ఉంచడంతోపాటు వారి స్ఫూర్తిని భావితరాల్లో నింపేలా సమోచితమైన చోట వారి విగ్రహాల ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో బిసి నీరజ ప్రభాకర్ పాల్గొన్నారు.

జడ్పీహైస్కూల్ నిర్మాణ పనుల పరిశీలన

నవతెలంగాణ -తాడూర్

నూతనంగా నిర్మిస్తున్న జడ్పీ హైస్కూల్లో పరిశీలించిన మర్రి జమున రాణి శుక్రవారం ఎంజేఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ,తాడూర్ గ్రామంలో నిర్మిస్తున్న జిల్లా పరిషత్ హై స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఆమె వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు యార రమేష్ సింగిల్ విండో చైర్మన్ ఎండీ సమద్ పాషా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మంచాల పర్వతాలు విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు.

అంత్యక్రియల కు ఐక్యత ఫౌండేషన్ ఆర్థిక సహాయం..

నవ తెలంగాణ వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని రాచూరు తండాకు చెందిన బన్య శుక్రవారం మృతి చెందారు. మృతునికుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి సమకూర్చిన రూ 5 వేల ఆర్థిక సహాయాన్ని అంత్యక్రియల నిమిత్తం ఫౌండేషన్ సభ్యులు అందజేశారు. కార్యక్రమంలో కార్యక్రమంలో శ్రీను , రఘుపతి , గోపాల్ , శక్రి , గన్షియా , భీముడు , మణిపాల్, గంగిరాం ,రమేష్ , కుమార్ , గోపాల్ ,హరిలాల్ తదితరులు ఉన్నారు.

డీసీసీ ఉపాధ్యక్షుడిగా కపిలవాయి చంద్రమోహన్



అచంపేట్ రూరల్ : నాగర్‌కర్నూల్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా అచ్చంపేటకు చెందిన కపిలవాయి చంద్రమోహన్ ఎన్నికయ్యారు. నియామక పత్రాన్ని డీసిసి అధ్యక్షులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ చంద్రమోహన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా చంద్రమోహన్ మాట్లాడుతూ తనను నమ్మి ఇంత పెద్ద బాధ్యతను అప్పగించిన డీసిసి అధ్యక్షులు డాక్టర్ సి.వంశీకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా రానున్న అసెంబ్లీ ఎన్నికలల్లో కార్యకర్త లను కలుపుకొని పార్టీ అధికారంలోకి రావడానికి అహర్నిశలు కష్టపడి పని చేస్తానన్నారు. అచ్చంపేటలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. కాగా అచ్చంపేటకు చెందిన కపిలవాయి చంద్రమోహన్ కాంగ్రెస్‌లో కీలక నేతగా ఎదుగుతూ వస్తున్నారు.

చంద్రమోహన్ నేపథ్యం : గతంలో కాంగ్రెస్‌కు గడ్డుకాల పరిస్థితుల్లో ప్రస్తుత డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణకు వెన్నుదన్నుగా ఉంటూ పార్టీని ముందుకు తీసుకెళ్లారు. అచ్చంపేట మాజీ సర్పంచు, కాంగ్రెస్ కీలకనేత గార్లపాటి సుదర్శన్ శిష్యుడిగా పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. విశ్వ బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన ఆయన పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కరోనా విపత్కర సమయంలో పేద ప్రజలకు నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గతంలో పులిజాల ఎంపీటీసీగా, ఉమ్మడి మహబూబ్‌నగర్ టెలిఫోన్ అడ్వయిజరీ కమిటీ మెంబర్‌గా పని చేశారు.

నేడు సర్వసభ సమావేశం

తాడూర్ : మండలంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఉదయం 11గంటలకు మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు గుర్రాల శ్రీదేవి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో గంగ మోహన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి జడ్పిటిసి సభ్యులు, వైస్ ఎంపీపీ, పిఎసిఎస్ ఛైర్మన్, ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు, జిల్లా డివిజన్ మండలస్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

'ప్రతి ఒక్కరూ బ్యాంకు సేవలు వినియోగించుకోవాలి'

ఊరుకొండ : ప్రభుత్వం ఏపీజీ వీబీ బ్యాంకుల ద్వారా అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, బ్యాంకు ఇన్సూరెన్స్, వివిధ రకాల రుణాలపై అవగాహన కలిగి ఉండాలని బ్యాంక్ మేనేజర్ నాగరాజు, జిల్లా మార్కెటింగ్ అధికారి కోటేశ్వరెడ్డిలు సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని ఊరుకొండపేట గ్రామపంచాయతీ దగ్గర ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్(ఏపీజీవీబీ) ఊరుకొండపేట శాఖ ఆధ్వర్యంలో సర్పంచ్ దండోత్కర్ అనితనాగోజీ అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొల్లం బుచ్చమ్మ, పాపయ్య, శ్రీ అభయాంజనేయ స్వామి మాజీ చైర్మన్‌లు ప్రకాష్ గుప్తా, నర్సిరెడ్డి, గ్రామ రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు అంజయ్య గౌడ్, వార్డ్ సభ్యులు రేపని శ్రీనివాస్, సిద్ధు, అజహర్, ఖాజఖాను, కొప్పెర వెంకటమ్మ, గ్రామస్థులు పాల్గొన్నారు.

విద్యార్థి సమస్యలు పరిష్కారానికి ఆధారం ఎస్ఎఫ్ఐ

కోడేరు : మండల కేంద్రంలో ఉన్న గర్ల్స్ గురుకుల పాఠశాల గ్రౌండ్లో లైట్ సమస్య గత కొన్ని నెలల నుండి ఉన్నది. ఎస్ఎఫ్ఐ సమరబేరి సైకిల్ యాత్ర సమయంలో ఎస్ఎఫ్ఐ బృందం హాస్టల్లో సందర్శించి అక్కడ ఉన్న సమస్యను తెలుసుకున్నారు. తక్షణమే ఎస్ఎఫ్ఐ నాయకులు ఊరు పెద్దలతో మాట్లాడి లైట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.కార్తీక్ మాట్లాడుతూ అలాగే ఆ హాస్టల్‌కి సొంత భవనం నిర్మించాలని, తక్షణమే హాస్టల్ వెనుక ఉన్న డ్రైనేజ్ క్లీన్ చేయాలని, డైనింగ్ హాల్, డార్మెంటరీలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం గురుకుల కేజీబీవీ హాస్టల్లపై, విద్యారంగంపై నిర్లక్ష్యంగా ఉందని మండిపడ్డారు. కార్యక్రమంలో గణేష్, వంశీ, నరసింహ, చందు జోష్ పాల్గొన్నారు.

జిగురు అట్టలపై రైతులకు అవగహణ

తిమ్మాజిపేట : మండలంలోని ఆవంచ గ్రామంలో రావేఫ్ విద్యార్థినులు జిగురు అట్టలపై రైతులకు అవగహణ కల్పించారు. గ్రామానికి చెందిన వెంకట్ రెడ్డి మిరప తోటలో వారు స్వయంగ తయారు చేసిన నీలిరంగు ఆ జిగురు అట్టలను తోటలో అమర్చరు. దీని వలన తామర పురుగులను నివారించి అధిగ దిగుబడులు పొందవచ్చు అని తెలిపారు. కార్యక్రమంలో రావేపు విద్యార్థులు వి.దీపిక, బి.దీపిక, దీప్తి, దివ్య, మన్విత, రైతులు ఉన్నారు.

'నిత్యవసర ధరలకు అనుగుణంగా కూలి రేట్లు పెంచాలి'

కందనూలు : రాష్ట్రంలో రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా కనీసం వేతన చట్టాన్ని సవరించి తక్షణమే గ్రామీణ వ్యవసాయ కూలీలకు కూలి రేట్లు పెంచాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాగర్‌కర్నూల్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. జిల్లా కేంద్రంలో సంఘం జిల్లా కమిటీ జిల్లా అధ్యక్షుడు చింత ఆంజనేయులు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. జిల్లాలో వ్యవసాయ కూలీలు, గ్రామీణ పేదలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై సమావేశం సుదీర్ఘంగా చర్చించింది. జిల్లాలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనిచేసిన కూలీలకు మూడు నెలలుగా చేసిన పనికి పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడంతో కూలీలు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారులు తక్షణమే స్పందించి పెండింగ్ బిల్లులు చెల్లించాలని సమావేశం డిమాండ్ చేసింది. సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.నరసింహ, ఉపాధ్యక్షులు బాలస్వామి, సభ్యులు వెంకటయ్య, కృష్ణయ్య సత్యనారాయణ, బుచ్చన్న, రాజు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు ఎదురుదెబ్బ..!

◆ కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్సీ



కల్వకుర్తి : కల్వకుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కుకు భారీ షాక్ తగిలింది. నియోజకవర్గానికి చెందిన దాదాపు 100మంది అధికార పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్‌లో చేరారు. ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అనుచరులతోపాటు శుక్రవారం ఢిల్లీలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున కార్గే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా కార్గేకు ఎమ్మెల్సీ పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయనకు పార్టీ కండువా వేసి సాధారణంగా ఆహ్వానించారు. ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డితో పాటు నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్, కల్వకుర్తి మాజీ సర్పంచ్ ఆనంద్‌కుమార్, సుదర్శన్ రెడ్డి, వెల్దండ సింగల్ విండో వైస్ చైర్మన్ సంజీవ్ యాదవ్, నకినమోని వెంకటయ్య యాదవ్, ఎంపీపీ అనిత విజయ్, చింతల రమణారెడ్డి, కౌన్సిలర్ శ్రీధర్ రెడ్డి, ఎజాస్, శానవాజ్ ఖాన్, గోరేటి శ్రీనివాసులు, సురేందర్ రెడ్డి, పడకంటి వెంకటేష్ వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి వంశీచంద్ రెడ్డి, పీసీసీ ఉపాధ్యక్షులు మల్లు రవి, సీనియర్ నాయకులు చిన్నారెడ్డి, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షునిగా పర్వతాలు గౌడ్



కల్వకుర్తి : మండల పరిధిలోని కురిమిద్ద గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షునిగా చక్కెర పర్వతాలు గౌడ్‌ను నియమిస్తూ మండల అధ్యక్షులు, మార్కెట్ చైర్మన్ విజయ్ గౌడ్ ఆదేశాలు ఇచ్చారు. ఇక్కడ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా ఉన్న దామోదర్ గౌడ్ శుక్రవారం కాంగ్రెస్‌లో చేరడంతో ఆయన స్థానంలో పర్వతాలు గౌడ్ నియమించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొండూరు గోవర్ధన్, పార్టీ నాయకులు భాస్కర్, కిషోర్, సురేష్ ఉన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ-వంగూరు

అంకు సురేందర్, బుధూరి సాయన్న, మీసాల జంగయ్య, సయ్యద్ నిజాముద్దీన్ ఆధ్వర్యంలో పోల్కంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు శుక్రవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సమక్షంలో అచ్చంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వారికి పార్టీ కండువాలు వేసి సాధారణంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి, ఎంపీపీ భీమమ్మ, లాల్ యాదవ్, సింగల్ విండో చైర్మన్ సురేందర్ రెడ్డి, కల్వకుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంద రాజేందర్ రెడ్డి. సర్పంచుల సంఘం అధ్యక్షులు అంకూరి అంజి. మండల యూత్ అధ్యక్షుడు దేవా మండల ఉపాధ్యక్షులు తవిటి నాగేష్ సీనియర్ నాయకులు ఆనంద్ రెడ్డి శ్రీపతి రావు, మదన్ రెడ్డి, ఎండీ.సుల్తాన్, పుప్పాల రవీందర్, శంకర, ఆనంద్ రామ్ లక్ష్మణ్, పాల్గొన్నారు.

ఈవీఎం గోదామును తనిఖీ



కందనూలు : నూతన జిల్లా సమీకృత కలెక్టరేట్ సమీపంలోని ఈవీఎం గోదాంను కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ తనిఖీ చేశారు. కలెక్టర్ వివిధ రాజకీ య పార్టీల ప్రతినిధులతో కలిసి శుక్రవారం క్వార్టర్లీ తనిఖీల్లో భాగంగా ఈవీఎం గోడౌన్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ గోదాంల వద్ద ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వారి సమక్షంలో ఈవీఎం గోదాం లోపల భద్రపరిచిన మొదటి స్థాయి తనిఖీ పూర్తి చేసి ఉంచిన ఈవీఎం యంత్రాలతో పాటు గదుల్లో ఉన్న వి.వి.ప్యాట్స్ ఇతర ఎన్నికల నిర్వహణకు సంబంధించిన వస్తు సామాగ్రిని, భద్రత చర్యలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ఈవీ ఎంలను భద్రపరిచిన తీరుపట్ల సంతృప్తిని వ్యక్తం చేసి పర్యవేక్షణ రిజిస్టర్‌లో కలెక్టర్ సంతకం చేశారు. ఈవీఎం గోదాం చుట్టుపక్కల పటిష్టంగా నిఘా ఉంచాలని, అపరిచితులను ఎవరిని అనుమతించొద్దని భద్రత సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో ఎన్నికల తహసిల్దార్ జాకీర్ అలీ, ఎన్ని కల విభాగం డిప్యూటీ తహసిల్దార్ రఘు, వైఎస్ఆర్టీపి నాయకులు ఎండి.హుస్సేన్, టిటిడిపి నాయకులు బాలకృష్ణ, కాంగ్రెస్ నాయకులు మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

సీఎం అల్పాహార పథకం ప్రారంభం

◆ ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య బోధన రుచికరమైన భోజనం

◆ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్



నవతెలంగాణ-కందనూలు

జిల్లా వ్యాప్తంగా శుక్రవారం నాలుగు పాఠశాలల్లో సీఎం అల్పాహార పథకం లాంఛనంగా ప్రారంభమైంది. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని సంజయ్ నగర్ ప్రాథమిక పాఠశాలలో జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్, జిల్లా పరిషత్ చైర్పర్సన్ శాంత కుమారి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, నాగర్‌కర్నూల్ మున్సిపల్ చైర్మన్ కల్పన భాస్కర్‌గౌడ్‌లు సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించారు. మనఊరు-మనబడి పనులను కూడా ప్రారంభించారు. విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఇడ్లీ, ఉప్మా, స్వీట్ కేసరి, పల్లి చట్నీ సాంబార్, టమాటా చట్నీతో అల్పాహారాన్ని స్వీకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఇదే సమయంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్చేందుకు ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. విద్యార్థులకు ఇప్పటికే మధ్యాహ్నం భోజనం అందిస్తుందని, బడికి వచ్చే సమయంలో ఏం తినకుండా వస్తున్నారని గుర్తించి ముఖ్యమంత్రి అల్పాహార పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. విద్యార్థులు ప్రతి రోజు ఉదయం అరగంట ముందుగానే పాఠశాలకు హాజరుకావాలని, తల్లిదండ్రులు కూడా ఆ విధంగా మార్పులను గమనించి పాఠశాలలకు ఉదయం ఎనిమిదిన్నరకే పిల్లలను పంపించాలని కోరారు. అల్పాహార పథకం దసరా సెలవుల అనంతరం పూర్తిస్థాయిలో అందుతుందన్నారు. మార్పులు చేర్పులకు కూడా అవకాశం ఉంటుందని సలహాలు సూచనలు అందజేయాలని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో డీఈఓ గోవిందరాజులు, మున్సిపల్ చైర్మన్ కల్పన భాస్కర్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ జయంత్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్ విజయలక్ష్మి, విద్యా కమిటీ చైర్మన్ భాగ్యమ్మ, స్ట్రాంగ్ టీచర్ వెంకటేశ్వర్ల శెట్టి, డీఎస్ఓ కృష్ణారెడ్డి, సెక్టోరల్ అధికారులు బరపటి వెంకటయ్య, షర్ఫుద్దీన్ ప్రసాద్ గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సువర్ణ కుమారి, ఎంపీడీవో కోటేశ్వర్, ఉపాధ్యాయులు, విద్యార్థులుపాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్ : బడి పిల్లలకు ముఖ్యమంత్రి అల్పాహార పథకం వల్ల బలవర్ధకమైన ఉపాహారంతో విద్యార్థుల భవితకు వరం లాంటిదని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పాఠశాల విద్యార్థులకు ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని శుక్రవారం పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు. అనంతరం విద్యార్థినీలతో కలిసి అల్పాహారాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు మనోహర్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బలుస అరుణ, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, మండల విద్యాధికారి రామారావు, ప్రిన్సిపాల్ సరళ, ఉపాధ్యాయులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.



వెల్దండ : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దూర దృష్టితో విద్యార్థులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నప్పుడే వారు ఉన్నతమైన చదువులు చదివి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుతారని గ్రహించి పాఠశాలలో విద్యార్థులకు అల్పాహారం కార్యక్రమాన్ని తీసుకువచ్చారని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ముఖ్య మంత్రి ఆహార పథకాన్ని మండల కేంద్రంలోని ఎంఆర్సీ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ భూపతి రెడ్డి, తహసిల్దార్ రవికుమార్, ఎంపీడీవో శ్రీనివాసులు, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు జైపాల్ రెడ్డి, ఎంఈఓ శంకర్ నాయక్, ఐసిడిపి సూపర్వైజర్ శ్రిమత్మ, స్కూల్ చైర్మన్ సత్యనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డుపై బైఠాయించి ఆశ కార్యకర్తల నిరసన







నవతెలంగాణ-ఊరుకొండ

గ్రామాల్లో ప్రతినిత్యం ప్రజలకు సేవలు అందిస్తున్న ఆశ కార్యకర్తలకు ఉద్యోగ భద్రత కల్పించి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు ప్రభావతి, కార్యదర్శి నర్మదలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఊరుకొండ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఆశ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన 12వ రోజు సమ్మెలో భాగంగా ఆశా కార్యకర్తలు కల్వకుర్తి-జడ్చర్ల ప్రధాన రహదారిపై రాస్తారోకో చేపట్టారు. ఆశా కార్యకర్తల సమ్మెకు సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఆశా వర్కర్ల సమ్మెకు కాంగ్రెస్ మండల నాయకులు పూర్తి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు ప్రభావతి, నర్మద, పుష్ప, నిర్మల, జంగమ్మ, మనెమ్మ, వెంకటమ్మ, రాణి, పద్మ, బాలమణి, నాగమణి, జానకమ్మ, రాధ, జంగమ్మ, సరస్వతి, సుజాత, చంద్రకళ, భాగ్యలక్ష్మి, భాగ్య, అమృత, చెన్నమ్మ, మంజుల పాల్గొన్నారు.

తెలకపల్లి : తమ సమస్యలను పరిష్కరించి కనీస వేతనం రూ.18వేలు చెల్లించాలని కోరుతూ శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీశైలం రోడ్డుపై బైఠాయించి ఆశా కార్యకర్తలు నిరసన ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు గోపాసు లక్ష్మణ్, ఆశా కార్యకర్తలు బాలమణి, పుష్ప, స్వప్న, భారతి, వరలక్ష్మి, చంద్రకళ, కళావతి పాల్గొన్నారు.

బిజినేపల్లి : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత 12 రోజుల నుంచి సమస్యలు పరిష్కరించాలని నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకపోగా సమస్యలపై దాటవేసే ధోరణి అలంబిస్తు ఆశా వర్కర్లపై తీవ్రమైన ఆరోపణ లు చేస్తున్న ప్రభుత్వం పనికి పారితోషకం కాకుండా ఫిక్స్‌డు వేతనం ఇవ్వాలని ఆశ వర్కర్ల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలని మండల కేంద్రంలో ప్రధాన రోడ్డుపై రాస్తారోకో నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నమ్మ, ఆశ వర్కర్ యూనియన్ నాయకురాలు శశికళ వరలక్ష్మి పార్వతి జయమ్మ, శ్రీదేవి, వరలక్ష్మి, లక్ష్మి, శోభ, కృష్ణవేణి, అసిఫా, గౌరమ్మ, జయశ్రీ, వెంకటమ్మ, మానస, కృష్ణవేణి, అలివేల, నిర్మల, అనురాధ, కృష్ణవేణి పాల్గొన్నారు.

అచంపేట్ రూరల్ : తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ అనుబంధం ఆధ్వర్యంలో ఆశా వర్కర్ల సమ్మె 12వ రోజు చేరిన సందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలో రెండు గంటలపాటు రాస్తారోకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మల్లేష్ వారి సంపూర్ణ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఆశా వర్కర్ల వర్కింగ్ ప్రెసిడెంట్ కే.రజిత, మహిళా సంఘం అధ్యక్షురాలు ఏ.నిర్మల, ఆశా వర్కర్లు మణెమ్మ లక్ష్మి, సైదమ్మ, శివలీల, బాలమణి, కాంగ్రెస్ నాయకులు అడ్వకేట్ రాజేందర్, మాజీ ఎంపీపీ రామనాథం, కాంగ్రెస్ అచ్చంపేట మండల అధ్యక్షులు నరసయ్య యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అచ్చంపేట మండల అధ్యక్షులు గోపాల్ రెడ్డి, వంగూరు మండల అధ్యక్షులు వెంకట్ గౌడు, మాజీ ఎంపీటీసీ రాములు, కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ కాశన్న యాదవ్, కాంగ్రెస్ యువ నాయకుడు డి.పవన్, కాంగ్రెస్ మైనార్టీ నాయకులు ఎం.డి.రఫీ పాల్గొ న్నారు.

వెల్దండ : ఆశ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలనీ వెల్దండ ప్రభుత్వ వైద్యురాలు స్వరూప అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో ఆశ కార్యకర్తలు చేస్తున్న 12వ రోజు దీక్షలకు వద్దకు ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది మద్దతుగా దీక్షలను పాల్గొన్నారు. ఆశ కార్యకర్తల సమస్యలు పరిశీలించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది, ఎఎన్ఎం, హెల్త్ సూపర్వైజర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కల్వకుర్తి టౌన్ : ఆశా వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట ప్రధాన రహదారిపై శుక్రవారం రాస్తారోకో చేశారు. ఫిక్స్ వేతనం రూ.18వేలు ఇవ్వాలని, ఆశ వర్కర్లకు ఈఎస్ఐ, ఈపీఎఫ్ సౌకర్యం కల్పించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా మాజీ అధ్యక్షులు ఏపీ మల్లయ్య, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాల్‌రెడ్డి, ఆశా వర్కర్లు రఫీకా సుల్తానా, వరలక్ష్మి, సుభద్ర, నాగమణి పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : తమ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ గత 12 రోజులుగా చేస్తున్న సమ్మెలో భాగంగా శుక్రవారం ఆశా వర్కర్లు అంబేద్కర్ విగ్రహం దగ్గర గంటపాటు రాస్తారోకో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు రాధా, ఫాతిమా, గౌసియా, కళావతి, జ్యోతి, బాలమని, రాధిక, సమీనా, అలివేల ఉన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-కల్వకుర్తి

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు డిమాండ్ చేశారు. తొమ్మిది రోజులుగా సమ్మె చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు శుక్రవారం పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. వారికి మద్దతు తెలిపిన ఆంజనేయులు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు జీవో 8 ప్రకారం ఏరియాస్‌తో కూడిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అధికారులకు ఇచ్చారు. కార్యక్రమంలో అనురాధ, శాంతమ్మ, నిర్మల, యాదమ్మ, భారతమ్మ, కమలమ్మ ఉన్నారు

తెలకపల్లి : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గత 8 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె నిర్వహిస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడంలో నిరసన సమ్మెలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి తహసిల్దార్ మురళిమోహన్‌కు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు గోపాస్ లక్ష్మణ్, మధ్యాహ్న భోజన కార్మికులు సరస్వతి, స్వప్న గీతా, రాణి, ప్రశాంతి, పార్వతమ్మ, యాదమ్మ పాల్గొన్నారు.



వంగూరు : మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని కేవీపీఎస్ జిల్లా నాయకులు జగన్ డిమాండ్ చేశారు. శుక్రవారం మధ్యాహ్నం భోజనం కార్మికులకు ఆయన మద్దతు తెలిపారు. కార్యక్రమంలో బాలమ్మ, యాదమ్మ, లక్ష్మమ్మ ఈశ్వరమ్మ, అలివేల, నాగమ్మ, అంజమ్మ, భాగ్యలక్ష్మి, తిరుపతమ్మ, ఈశ్వరమ్మ ఉన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే 8 నుంచి నిరువధిక సమ్మెలోకి వెళ్తాం

◆ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు

◆ కమిషనర్‌కు సమ్మె కార్మికుల నోటీసు



నవతెలంగాణ-కందనూలు

తెలంగాణ రాష్ట్రంలో రెండు గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ల 13 మున్సిపల్ కార్పొరేషన్లు 142 మున్సిపాలిటీలలో దాదాపుగా 65వేల మంది కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ పద్ధతిన పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కమిషనర్ జయంతి కుమార్‌కు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, ఎన్ఎంఆర్ ఫిక్స్ తదితర పద్ధతుల మీద అదే విధంగా పారిశుద్ధ్యం పార్కులు హరితహారం ఇంజనీరింగ్ వాటర్ వర్క్స్ స్ట్రీట్ లైటింగ్ విభాగంలో పారిశుద్ధ కార్మికులు డ్రైవర్లు ఎలక్ట్రీషన్లు పంప్ ఆపరేటర్లు బిల్ కలెక్టర్లు వర్క్ ఇన్స్పెక్టర్లు కంప్యూటర్ ఆపరేటర్లు డేటాఎంట్రీ ఆపరేటర్లు శానిటరీ స్వీపర్లు పనిచేస్తున్నారని, వీరికి కనీసం పని భద్రత లేకుండా జీవిస్తున్నారన్నారు. ఒకే రంగంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు, మున్సిపల్ కార్మికులకు వ్యత్యాసం ఉండకూడదని ఈ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు అభిప్రాయం పడింది. తెలంగాణ ధనిక రాష్ట్రంలో కేటగిర్ల వారీగా అమలు చేయకుండా జీవో నెంబర్ 60 తీసుకొచ్చి వారికి వేతనాల్లో కోతలు పెడుతూ కేవలం రూ.14వేల వేతనం చెల్లిస్తూ కార్మికుల యొక్క శ్రమను దోచుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ కార్మికులకు కనీస వేతన రూ.26వేలు అమలు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 8 నుంచి నిరవధిక సమ్మెకు వెళుతున్నామని ఆయన అధికారులకు సమ్మె నోటీసు ద్వారా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు బాలరాజు, రమేష్, శంకర్, దశరథం, భీముడు, కృష్ణయ్య, వెంకటయ్య, బాలస్వామి, నిరంజన్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులతో అనారోగ్యాల బారిన ప్రజలు

◆ రోగులతో నిండిన ఆరోగ్య కేంద్రం

బల్మూరు : సీజనల్ వ్యాధులు కామన్ ఈ సీజన్లో వచ్చేవే.. తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అని చెబుతున్న సంబంధిత వైద్యారోగ్య సిబ్బంది. జాగ్రత్తలు సరే రోగం వచ్చినంక ఆరోగ్య కేంద్రమే దిక్కు కదా అంటున్నారు మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు. శుక్రవారం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సీజనల్ వ్యాధుల బారిన పడి అనారోగ్యాలతో వచ్చిన రోగులు కిక్కిరిసిపోయింది. ఇదిలా ఉండగా ముగ్గురు వైద్యాధికారులకు గాను ఒకరు డివిజన్ అదనపు వైద్యాధికారిగా వైద్యాధికారి తారాసింగ్ వెళ్లిపోగా, ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి ప్రశాం తి, ఆయుష్ వైద్యాధికారి విజ య కుమారి ఆరోగ్య కేంద్రం లో ఉన్నారు. ఆయుష్ వైద్యా ధికారి మాత్రమే రోగులకు పరీక్షలు చేశారు. ఆయుష్ వైద్యం మందులకు ఆరోగ్య కేంద్రం మందులకు తేడా తెలియక ఏ మందులు వాడాలో ఏ వైద్యం ఎవరిదో తెలియక అయోమయానికి గురవుతున్నామని ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులు ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత జిల్లాస్థాయి అధికారులు స్పందించి ఆయుష్ వైద్య విభాగాన్ని సపరేటు చేయాలని ఆరోగ్య కేంద్రం వైద్య అధికారిని సపరేట్గా ఉంచి ప్రజలకు వైద్యం అందించాలని మండల ప్రజలు కోరుతున్నారు.



సారోళ్ళు ప్రార్థనకు రారా..?

◆ సెలవు పెట్టారు.. అదిగో వస్తున్నారు..!



బల్మూరు : ఉపాధ్యాయులు ప్రార్థన సమయానికి రావాలి అది వారి ప్రథమ డ్యూటీ.. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి. విద్యార్థులకు ప్రార్థన సమయంలో ఆయా తరగతుల క్లాస్ టీచర్లు హాజరై కనిపించాలి. సారే రాలేదు అని భావనకు విద్యార్థులు రాకూడదు. లాంటి నియమాలతో ప్రార్థన సమయా నికి ఉపాధ్యాయులందరూ విధిగా హాజరు కావలసి ఉందని.. వ్యక్తిగతంగా ప్రతి ఉపాధ్యాయుడు ఆ నియమాలను పాటించాలని.. అనుకోవాలని.. చెప్తుంటారు. కానీ మండల కేంద్రంలోని ప్రైమరీ పాఠశాలలో శుక్రవారం ఏడుగురు ఉపాధ్యా యులు ఉన్నామని ఉపాధ్యాయులు తెలిపారు. ప్రార్థన సమయానికి నలుగురు మాత్రమే హాజరయ్యారని ఉపాధ్యాయులు తెలిపారు. మరి కాస్త సమయంలోనే మిగతా ఇద్దరు ఉపాధ్యాయులు కూడా రావడంతో అదిగో ఇద్దరు ఉపాధ్యాయు లు కూడా వచ్చారంటూ సవరించుకున్నారు. ఇదేమిటి లీవ్‌లో ఉన్నారన్నారు కదా..? అని ప్రశ్నించగా సమాధానం దాటవేశారు. అంటే ఎవరైనా ఫలానా సార్ రాలేదా అని అడిగితే సింపుల్‌గా లీవ్‌లో ఉన్నారని సమాధానం చెప్పారు.

సమయపాలన పాటించకపోవడం విచారకరం

-అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు చంద్రమౌళి

పాఠశాలలలో ఉపాధ్యాయ సిబ్బంది సమయపాలన పాటించాలి. కనీసం ఉపాధ్యాయులు సమయపాలన పాటించకపోవడం విచారకరం. సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించాలి.

బతుకమ్మ చీరల పంపిణీ



నవతెలంగాణ-బల్మూరు

మండలంలోని వివిధ గ్రామాలలో బతుకమ్మ చీరలను అధికారులు, ప్రజా ప్రతినిధులు పంపిణీ చేశారు.

తిమ్మాజిపేట : మండలంలోని గుమ్మకొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ సత్యం యాదవ్ బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరేందర్ వార్డు సభ్యులు మహిళలు ఉన్నారు.

మిషన్ భగీరథ వైస్ చైర్మన్‌కు సన్మానం



వెల్దండ : మిషన్ భగీరథ వైస్ చైర్మన్‌గా నియమితులైన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్‌ను భైరాపూర్ గ్రామ సర్పంచ్ దార్ల కుమార్, ఉప సర్పం చ్ రమేష్గౌడ్‌లు శుక్రవారం శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. వైస్ చైర్మన్ గా బడుగు బలహీన వర్గాల ప్రజలకు సేవ చేయాలని కోరారు.

పోషకాహార లోపాన్ని నివారించడానికి ..
విద్యార్థులకు అల్పాహారం : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



పోషకాహార లోపాన్ని నివారించడానికి ఈ అల్పాహార పథకం తోడ్పడుతుందని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. శుక్రవారం గద్వాల్ మండలం వీరాపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో కలెక్టర్ వల్లూరు క్రాంతి , అదనపు కలెక్టర్ అపూర్వ్ చౌహాన్ లతో కలిసి అల్పాహార పథ కాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న రెండు నియోజకవర్గాలలో ప్రభుత్వ పాఠశాలలలో ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు పౌష్టికా హారాన్ని అందించడంతోపాటు డ్రాపౌట్లను తగ్గించి హాజరు శాతాన్ని పెంచేందుకు ఈ పథకం ఉపయోగ పడుతుందన్నారు. ప్ర భు త్వ పాఠశాలలో చదివే చిన్నారులు ఆకలితో ఉండకూడదని రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ పథాకాన్ని అమలు చేసినట్లు తెలిపారు. ప్రతి మూడవ శనివారం పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటు చేయాలనీ అధికారులను ఆదేశి ంచారు. పిల్లల తల్లితండ్రులు పిల్లలు బాగా చదువుతున్నారా అని ఉపా ధ్యాయులను అడిగి తెలు సుకోవాలని సూచించారు. ప్రాథమిక పాఠశా లలో చదువుతున్న విద్యార్థులకు స్వయంగా కలెక్టర్, టిఫిన్ వడ్డించి వారితో కలిసి టిఫిన్ చేశారు. టిఫిన్ నాణ్యత, రుచిపై కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు విద్యార్థులకు మెనూ ప్రకారం టిఫిన్ అందిం చాలని సూచించారు. ప్రతిరోజు పిల్లలు ఉదయమే పాఠశాలకు వచ్చి చేతు లు శుభ్రం చేసుకొని అల్పాహారం స్వీకరించాలని విద్యార్థులకు సూచి ంచారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అపూర్వ్ చౌహాన్, జిల్లా విద్యా శాఖ సిరాజుద్దీన్, జెడ్పీ వైస్ చైర్మన్ సరోజమ్మ, ఎం పీపీ ప్రతాప్ గౌడ్, ఎం పీడీ ఓ చెన్నయ్య, ఎంఈ ఓ సురేష్, సర్పంచు స్వప్న, ప్రధానో పాధ్యా యుడు శాంతన్న , టీచర్లు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

- మోటార్ వాహన చట్టం-2 019ని సవరించాలి
- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. వెంకటస్వామి



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

రవాణా రంగంలో పనిచేస్తున్న పబ్లిక్ అండ్ ప్రైవేట్ ట్రాన్స్‌ఫోర్ట్ వర్కర్స్‌కు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి సౌకర్యాలు కల్పించాలని, మోటారు వాహన చట్టం 2019 ని సవరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. వెంకటస్వామి, ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఎం. వెంక టేశ్వర్లు డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేటు రోడ్డు ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యా లయం ఎదుట జరిగిన ధర్నా కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రవాణా రంగంలో పనిచేస్తున్న డ్రైవర్ల పట్ల పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నత చదువులు చదువుకొని ఉపాధి అవకాశాలు లేక ఫైనాన్స్ లో అప్పులు చేసి ఆటోలు కొనుక్కొని ఉన్న ఊర్లో ఉపాధి పొందుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుస్తున్న ఆటో కార్మికులకు ప్రభుత్వాల నుంచి ఎలాంటి సౌకర్యాలు అందడం లేదని అన్ని రకాల వాహనాల డ్రైవర్లకు ప్రమాద బీమా సౌకర్యం రూ. 10 లక్షలు ఇవ్వా లని, అర్హులైన వారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని, పెనాల్టీలను తగ్గించాలని, ఆటోలు నిలుపుకునేందుకు అడ్డాలకు స్థలాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేట్ రోడ్డు ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడేంషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు.. ఈ ధర్నా కార్యక్ర మాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ప్రభుత్వాలు ఎప్పటికైనా స్పందించి వెంటనే రవాణా రంగ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ కార్యా లయం పరిపాలన అధికారి భద్రప్పకి అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహులు, యూనియన్ నాయకులు జయన్న, వివిధ గ్రామాలకు చెందిన ఆటో డ్రైవర్లు సతీష్ గౌడ్, మారెప్ప, శ్రీరాములు, కృష్ణ, హుస్సేన్, మహేష్, తిక్కన్న, జయన్న, రంగస్వామి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరు..

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బీ నరసింహ



అలంపూర్ : ఆశా వర్కర్లు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా శుక్రవారం అలంపూర్ మండల కేంద్రంలో ఆశా వర్కర్లు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బీ నరసింహ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆశా వర్కర్లు గత 11 రోజుల నుంచి నిరవ ధిక సమ్మె చేసిన రాష్ట్ర ప్రభుత్వం స్పందించక పోవడంతో రాస్తారోకో నిర్వహిస్తున్నామని, కార్యక్రమంలో భాగంగా ఆర్టీసీ బస్సు ఆపడంతో పోలీ సులు వచ్చి మద్దతు తెలుపుతున్న కేవీపీఎస్ నాయకులు అయ్యప్ప, సీఐటీయూ నాయకులను అరెస్టు చేశారని తెలిపారు. ఈ సమస్యలు పరిష్కరించకుండా వారితో వెట్టి చాకిరీ చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆశావర్కర్లతో చర్చలు జరిపి వారికి ఫిక్స్ వేతనం రూ.18 వేలు చెల్లించాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిం చాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలని, కరోనా అల వెన్సు పూర్తిగా చెల్లిం చాలని కోరారు. ప్రసూతి సెలవులు అమలు చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని, పించన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు నాగేశ్వరమ్మ, ప్రమీల, పద్మ, నగలచమ్మ, విజయమ్మ చంద్రకళ, ఇమామ్ బీ, చిట్టెమ్మ ఆంజనమ్మ కృష్ణవేణి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ నాయకుల మద్దతు..

సమ్మె నిర్వహిస్తున్న ఆశా వర్కర్లకు బీఎస్పీ నియోజకవర్గ నాయకులు బీ.మహేష్ మద్దతు తెలిపారు. ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్‌లో చేరిక..



గట్టు/ ధరూర్ : గట్టు, లింగాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులు కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి , జెడ్పీ చైర్ పర్సన్ సరిత సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే కేటీ మండలంలోని యాస్సందొడ్డి గ్రామానికి చెందిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులు కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సరితమ్మ సమ క్షంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో 20 మంది చేరారు. ఆయా కార్యక్రమాల్లో గట్టు కృష్ణమూర్తి, సత్యనారాయణ, అమరావాయి కృష్ణారెడ్డి, ఆనంద్ గౌడ్, దేవన్న,గోపాల్, నరసింహ, కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్వాల రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాసు గౌడ్, జమ్మిచేడు వెంకటేష్, గోవింద్, గిరిని నరసింహులు, కృష్ణ, స్వామి, బసవరాజు, కేశవ, శ్రీను, పరశు రాము, కూరువ రాజు, చిన్న రమణ తదితరులు పాల్గొన్నారు.

అల్పాహారం పథకం ప్రారంభం



అలంపూర్ : ప్రభుత్వ పాఠశాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు అందించేందుకుగాను మన రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సీఎం అల్పాహార పథకంను శుక్రవారం అలంపూర్ మండల కేంద్రంలో ఎంఈఓ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(హెచ్ డబ్ల్యు) లో మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమవెంకటేష్ హాజరై ప్రారంభించారు. ఈ పథకాన్ని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అక్షయపాత్ర సంస్థ ఆధ్వర్యంలో అల్పాహారంగా పూరీలు, ఆలు కుర్మా విద్యార్థిని విద్యార్థులకు వడ్డన చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.నాగరాజు ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు నాగరాజు, విద్యా కమిటీ చైర్మన్ మద్దిలేటి, ఉపాధ్యాయులు మాబుసాబ్, శ్రీధర్ , రాజశేఖర్, రాజశేఖర్, పీఈటీ శైలజ తదితరులు పాల్గొన్నారు.

పేదింటి ఆడపడుచులకు పెద్దన్న సీఎం కేసీఆర్

- రాష్ట్రంలో బీఆర్ఎస్‌కి తిరుగులేదు
- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల నియోజకవర్గం కే.టీదొడ్డి మండలకేంద్రంలో రైతు వేదిక భవనంలో మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా లబ్దిదా రులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 74 మందికి కళ్యాణలక్ష్మీ లబ్ధిదారులకు చెక్కులను అందజేసినట్లు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నేరుగా ప్రజలు లబ్దిపొందే విధంగాకృషి చేస్తున్నట్లు తెలిపారు. కళ్యాణ లక్ష్మీ పథకంను ప్రవేశపెట్టి మొదటగా రూ. 50 వేలు, తర్వాత లక్ష నూట పదహారు ఆడపిల్లలకు పెళ్లి కాను కగా అందజేస్తున్నట్లు తెలిపారు. కాన్పు సమయంలో ఆడపిల్ల పుడితే రూ.13 వేలు, మగపిల్లవాడు పుడితే రూ.12 వేలు అందించడంతో పాటు కేసీఆర్ కిట్ అందజే స్తున్నట్లు వివరించారు. త్వరలోనే గట్టు ఎత్తిపోతల పథకం నిర్మాణం పనుల పూర్తి చేసి రైతులకు రెండు పంటలకు చివరి ఆయకట్టుకు నీళ్ల అందించే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. త్వరలో మండలకేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేసుకుని మండలాన్ని మరింత అభివృద్ధి చేసుకునే విధంగా కృషి చేస్తామని అన్నారు. కళ్యాణ లక్ష్మీ కింద వచ్చిన డబ్బులు ఎవరు వృథా చేసుకోవద్దన్నారు. మరోసారి సీఎం కేసీఆర్‌ని తనను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర వినియో గదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప , జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్ గౌడ్, ఎంపీపీ మనోరమ్మ, , జెడ్పీ టీసీ రాజశేఖర్ , వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, , బీఆర్ఎస్ మండల అధ్య క్షుడు



ఉరుకుందు, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు హనుమంతు, సర్పంచులు సంఘం మండల అధ్యక్షుడు ఆంజనేయులు, సర్పంచులు, ఎంపీటీసీలు, సింగల్ విండో డైరెక్టర్స్ రఘు కుమార్ శెట్టి , సర్పంచ్ పా వని, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగర్‌దొడ్డి వెంకట్రాములు, చక్రధర్‌రావు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ ప్రారంభం..

గద్వాల జిల్లా కేంద్రంలోని 25 వ వార్డు అంబేద్కర్ నగర్‌లో నూతనంగా రూ. 30లక్షలతో నిర్మించిన డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్‌ను శుక్రవారం రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలు వివాహ ,శుభకార్యాలు జరుపుకోవాలని అన్ని మౌలిక వసతులతో కమ్యూనిటీ హాల్‌ను నిర్మించడం జరిగిందని, ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వార్డులో అన్ని సీసీ రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ, ప్రకృతి వనం వైకుంఠధామాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. గద్వాల టౌన్ అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందన్నారు.



ధరూర్ : మండల కేంద్రంలోని రైతు వేదికలో కళ్యాణలక్ష్మీ చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పంపిణీ చేశారు. మండలంలోని వివిధ గ్రామాల చెందిన 54మందికి కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. మహిళలు ఈ కళ్యాణలక్ష్మి, డబ్బులను వృధా చేయకుండా అవసరానికి వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్ గౌడ్, జెడ్పీటీసీ పద్మా వెంకటేశ్వర్ రెడ్డి వైస్ ఎంపీపి సుదర్శన్ రెడ్డి, మండల అధ్యక్షుడు డీ.ఆర్ విజయ్, మండలం సర్పంచులు సంఘం అధ్యక్షుడు రఘువర్ధన్ రెడ్డి, సర్పంచ్ పద్మమ్మ, ఎంపీటీసీ శివ లీల, దౌలన్న, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నర్సింహులు, ఆంజనేయులు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, శ్రీనివాస్ రెడ్డి సర్వారెడ్డి, రాఘవేంద్ర రెడ్డి , భీమ్ రెడ్డి, నాగన్న, యూత్ మండల అధ్య క్షుడు పురుషోత్తం రెడ్డి ఉపాధ్యక్షుడు జాంపల్లి భరతసింహా రెడ్డి, కృష్ణ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి

- జిల్లా అధ్యక్షులు బీచుపల్లి
- మూడో రోజు కొనసాగిన రిలే నిరాహార దీక్షలు

జోగులాంబ గద్వాల : 104 కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, కనీస వేతనాలు అమలు చేయాలని, ఏజెన్సీ విధానం రద్దు చేసి ట్రెజరీల ద్వారా ప్రభుత్వమే జీతాలు చెల్లించాలని, ఐదు నెలల బకాయి వేతనాలు ఇవ్వాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం జిల్లా కేంద్రంలో 104 ఉద్యోగులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం మూడవరోజు కొనసాగాయి. 7న(శనివారం) చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ యూనియన్ జిల్లా అధ్యక్షులు బీచుపల్లి తెలిపారు. మూడవరోజు సాయంత్రం రిలే నిరాహార దీక్షలను విరమింపజేశారు. చలో హైదరాబాద్ కార్యక్రమానికి 104 లోని అన్ని విభాగాల కాంట్రాక్టు ఉద్యోగులు అందరూ తరలిరావాలని , ఇంద్ర పార్క్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చందు , అతిక్ అహ్మద్, చాంద్ పాషా , రవికుమార్ , లక్ష్మి, శివశంకర్ , శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.





మార్కెట్ ప్రారంభోత్సవానికి సిద్ధం చేయండి

- అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్

జోగులాంబ గద్వాల్ : నూ తన ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ , ఆర్ టీసీ బస్టాండ్ నిర్మాణ పనులు పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని అదనపు కలెక్టర్ అపూర్వచౌహాన్ అన్నారు. శుక్రవారం గద్వాల్ జిల్లా లోని నూతన ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ , ఆర్ టీసీ బస్టాండ్ నిర్మాణ పనులను పరిశీలించి, అన్ని రకాల వ్యాపారాలు ఈ ఇంటిగ్రేడ్ మార్కెట్లో నిర్మాణం చేయడం జరుగుతుందని, అందరు వ్యాపారస్తులకు ఇక్కడ అన్ని వసతులతో షాపులను ఏర్పాటు చేయడం జరగుతుందని, కిరాణం అండ్ జనరల్ స్టోర్ కూరగాయలు, పూలు, పండ్లు, చికెన్, మటన్, చేప, బట్టల షాపులు సూపర్ మార్కెట్, అన్ని సముదాయాలతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇంటిగ్రేట్టెడ్ మార్కెట్ నిర్మాణం పనులు త్వరగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ప్రజలు ఈ మార్కెట్ వచ్చినప్పుడు అన్ని వస్తువులను కొనుగోలు చేసే విధంగా అన్ని వ్యాపారాలు ఒకే దగ్గర ఉండేలా అన్ని సౌకర్యాలతో రోడ్లు పార్కింగ్, పబ్లిక్ టాయిలెట్స్, అన్ని వసతులతో ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఆర్టీసీ బస్టాండ్ ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. అదనపు కలెక్టర్‌తో పాటు మున్సిపల్ కమిషనర్, కాంట్రాక్టర్ తదితరులు ఉన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిక

ధరూర్ : గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గట్టు మండలంలోని ఆరగిద్దలి కేటీదొడ్డి మండలంలోని కొండాపురం, ధరూర్ మండలంలోని కొత్తపాలెం, మల్దకల్ మండలంలోని తాటికుంటలి గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీలకి గుడ్ బై చెప్పి శుక్రవారం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికీ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కేటీదొడ్డి మండలం కొండాపురం గ్రామం నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. గట్టు మండలం ఆరగిద్ద గ్రామం నుంచి బీఆర్ఎస్ పార్టీలో కృష్ణన్న జల్లి బుచ్చన్న జల్లి రాముడు జల్లి నారాయణ జెల్లీ నర్సింలు తిమ్మప్ప కర్రెప్ప తిమ్మప్ప వీరేశు రామన్న భాస్కరు సిద్దు ఆంజనేయులు నర్సింలు మూల రామాంజనేయులు భీమన్న అంపన్న, మల్దకల్ మండలంలోని తాటికుంట గ్రామం నుంచి భాస్కర్ మునిస్వామి ప్రకాశం గట్టు రవి తిమ్మప్ప అంజి శేఖర్ సవారి నర్సింలు రంగస్వామి దేవన్న తెలుగు శీను వెంకటేష్, ఆకాష్ రంగస్వామి కుమ్మరి కిష్టప్ప తాయన్న చేరారు. అలాగే తిమ్మారెడ్డి బోయ కర్రెప్ప వడ్డె తిమ్మప్ప తెలుగు రంగప్ప నాగిరెడ్డి అమ్మిరెడ్డి ధర్మారెడ్డి బుచ్చన్న చాకలి కొండయ్య వడ్డ తిరుపతి వడ్డే లక్ష్మన్న వడ్డే వెంకటేష్ యుగేందర్ వెంకటస్వామి మల్లారెడ్డి వెంకటేష్ వాసు రాజప్ప గుడిసె గురు అంజి వల్లూరు వేస్ వడ్డే శివకుమార్ రంగస్వామి మంగయ్య ప్రతాప్, కొత్తపాలెం గ్రామం నుంచి ఆశన్న హనుమప్ప రవి ఎర్ర లాలప్ప కతలప్ప, మేకల ఆశప్ప శంకరప్ప రంగస్వామి గోపాల్ చిన్నబాబు పల్లెన్న పెదబాబు తెలుగు లక్ష్మన్న తెలుగు సాయన్న పరుశరాముడు ఆసప్ప జయప్ప ఆంజనేయులు రామాంజనేయులు చెత్త బండి ఆసప్ప రాఘవేంద్ర విష్ణు చిన్న లాలప్పలు చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు, శేఖర్ రెడ్డి రాజేష్, వేణుగోపాల్, తిమ్మారెడ్డి, మాల నర్సింహులు , రఘు గౌడు, కేటీదొడ్డి మండల యూత్ అధ్యక్షుడు శేఖర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన యువకుడికి సన్మానం



గట్టు : కానిస్టేబుల్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన తప్పెట్ల మోర్సు గ్రామ యువకుడిని జై నడిగడ్డ యువత ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయగౌడ్ ఆదేశాల మేరకు.. జై నడిగడ్డ యువత ఆధ్వర్యంలో ఘనంగా పూలలమాల, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణయ్యా గౌడ్ గద్వాల్ తిమ్మప్ప పంచాయతీ సెక్రెటరీ తిమ్మప్ప, జై నడిగడ్డ సభ్యులు మోహన్ గౌడ్ , గోవర్ధన్ గౌడ్ , రంగస్వామి, హనుమంత్, గద్వాల్ రామాంజనేయులు, శివ, శేఖర్ , అరుణ్ , హరి , విష్ణు, వీరేంద్ర, నర్సింహులు , ఉపాధ్యా యులు , యువకులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని అంధకారంలోకి నెట్టేశాయి : కాంగ్రెస్ నాయకులు

అయిజ : అయిజ మున్సిపాలిటీలో 19 వార్డులో గడప..గడపను తట్టుతూ తిరగబడదాం.. తరిమికొడదాం కార్యక్రమాన్ని ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. సాంబశివుడు, టీపీసీసీ , ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సంపత్ కుమార్ ఆదేశాల మేరకు.. 19 వ వార్డు కౌన్సిలర్ మాస్టర్ షేక్షావలి ఆచారీ సూచన మేరకు.. 5వ తేదీ నుంచి 8వ తేదీ వరకు చేపట్టిన తిరగబడదాం.. తరిమికొడదాం కార్యక్రమంలో అయిజ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని గడిచిన తొమ్మిదిన్నర ఏళ్లుగా తోడు దొంగలుగా చలామణి అవుతున్న బిజెపి ,బిఆర్ఎస్ పార్టీల అవినీతిని ఎండగడుతూ ప్రతి గడపను తట్టుతూ ఐజ మున్సిపాలిటీలో కార్యక్రమాన్ని కొనసాగించారు. నీళ్ల, నిధులు ,నియామకాల పేరుతో అధికారం చేజిక్కించుకున్న బీఆర్ఎస్ పార్టీ



తెలంగాణ ప్రజల అభివృద్ధిని నట్టేట ముంచిందని నాయకులు సూచించారు.ప్రజలకు మోస పూరితమైన హామీలు ఇచ్చి రెండుసార్లు అధికారం చేజిక్కించుకొన్న బీజేపీ, బీఆర్ఎస్‌లు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని అంధకారంలోకి నెట్టేశాయని వివరించారు. యువతకు ఉద్యోగాలు లేక రైతులకు సబ్సిడీలు లేక సామాన్యులకు ఇండ్లు రాక కనీస అవ సరాలు కూడా తీర్చలేని స్థితిలో బీఆర్ఎస్ ఉందంటూ మండిపడ్డారు .పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు ఉప్పరి బసవ రాజ్, సీ మధు, కృష్ణ, రమేష్ పాల్గొన్నారు

ఉరేసుకొని యువకుడి మృతి

- జెడ్పీ చైర్ పర్సన్ సరిత



ధరూర్ : మండల కేంద్రానికి చెందిన దేవర్జన్ యువకుడు కానిస్టేబుల్ ఫలితాలలో ఒక మార్కుతో జాబ్ రాలేదని మనస్తాపం చెంది గురువారం ఇంట్లో ఉరేసుకోని మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి , జెడ్పీ చైర్ పర్సన్ సరిత బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. యువత ఎవరూ కూడా జాబ్ రాలేదని అధైర్య పడొద్దని, సమాజంలో బతకడానికి ఉపాధి అవకాశాలు చాలా ఉన్నాయని, ఇలాంటి కఠిన నిర్ణయాలతో కుటుంబ సభ్యులకు కన్నీటిని మిగులుస్తుందని సరితమ్మ అన్నారు.. వీరి వెంట మాజీ కర్రెన్న, ఉప సర్పంచ్ సవారన్న, శ్రీకాంత్ రెడ్డి, బోయ శ్రీను, దేవన్న, ఎంటికల హన్మంతు, వెంకటేష్, రవీంద్ర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ..

గద్వాల మండలంలోని అనంతపురం గ్రామానికి చెందిన ఎర్రమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న గద్వాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి జెడ్పీ చైర్‌పర్సన్ సరిత మృతదేహానికి పూలమాలలు వేసి శ్రద్ధంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంబడి కురువరాములు, శ్రీకాంత్ రెడ్డి, బోయ శ్రీను, మాజీ ఎంపీటీసీ ఆంజనేయులు, ఇమ్మానేయిల్, రామకృష్ణ, అబ్బుల, జలీల్, ఏసు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- ???? రాష్ట్ర కార్యదర్శి పొదీల రామయ్య

కందనూలు : ఆల్ ఇండియా ప్రైవేటు రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం రవాణా రంగ కార్మికులు నాగర్ కర్నూల్ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు, అనంతరం ఏవో శ్రీనివాసులుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్ర మాన్ని ఉద్దేశించి తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేట్ రోడ్డు ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పొదిల రామయ్య మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా కోట్లాది మంది రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల మంది కార్మికులు రవాణా రంగంలో పనిచేస్తున్నారన్నారు. వీరికి ఎలాంటి సంక్షేమ పథకాలు లేవని, వీరికి వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని , ఆటో, గూడ్స్, డ్రైవర్ల పొట్ట కొట్టే పోర్టల్ యాప్, రాపిడో బైక్ యాప్ రద్దు చేయాలని , ప్రభుత్వ ప్రైవేట్ డ్రైవర్లకు జీవో నెంబర్ 25,ని గెజిట్ చేసి అమలు చేయాలని అన్నారు. రాష్ట్ర అసెంబ్లీలో ముఖ్యమంత్రి కేసీఆర్ సాక్షాత్తు మోటారు యాక్ట్ 2019 రాష్ట్రంలో అమలు చేయమని చెప్పి ఇప్పుడు అడ్డగోలుగా ఫోటోలు తీసి స్పీడ్ గన్ , విపరీతంగా చాలాన్‌లు వేసి డ్రైవర్ల పొట్ట కొడుతున్నారని అన్నారు. స్వయం ఉపాధి మీద ఆధారపడి ,ఆటో క్యాబ్ ,గూడ్స్, వాహనాలు నడుపుతూ రోజు కష్టపడ్డ సొమ్ము విపరీ తమైన పెనాల్టీలకు , చార్జీలకే సరిపోతుందని ,కుటుంబాలు పోషించుకోలేని పరిస్థితిలో డ్రైవర్ల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రవాణా రంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కురుమూర్తి జిల్లా కమిటీ సభ్యులు సుధాకర్ గిరి భాష మల్లేష్ చెలికాని శ్రీనివాస్, ఎంకే ఆరిఫ్ మొయినుద్దీన్, కారు డ్రైవర్స్ నునిగంటి రాజు, అధ్యక్షులు దురిసేటి కర్ణాకర్, చొప్పదండి ట్రాలీ యూనియన్ అధ్యక్షులు వంగ సాంబ, శ్రీరామ్ నర్సింగ్గం, ఉండాడి రవి , యాదగిరి, అమర్ కొండ శంకర్, బుర్ర శేఖర్ ,వంగ రమేష్, మల్యాల తిరుపతి, ,వంశీ ,రాజశేఖర్ మల్లేష్, ఆటో డ్రైవర్లు అంతగిరి నాగరాజు శ్రీనివాస్, మహేందర్ ,సంపత్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ 5
నారాయణపేట
శనివారం 7 అక్టోబర్ 2023

అతిథి గృహానికి శంకుస్థాపన



నారాయణపేటటౌన్ : తెలంగాణ ప్రభుత్వం అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నదని నారాయణపేట ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నారాయణపేట లోని సింగారం చౌరస్తా వద్ద 30 గుంటలలో రూ.4.50 కోట్లతో రహదారులు భవనాల శాఖ ఆధ్వర్యంలో చేపట్టే అతిథి గృహ నిర్మాణ పనులకు జెడ్పీ చైర్ పర్సన్ వనజమ్మ , నారాయణపేట ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డిలు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నారాయణపేట జిల్లా ఏర్పాటు అయినప్పటి నుంచి దశలవారీగా అన్ని అభివృద్ధి కార్యక్రమాలు , అన్ని జిల్లా స్థాయి కార్యాలయాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ రాములు, విష్ణు, మున్సిపల్ చైర్మన్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ నాయకుల ముందస్తు అరెస్ట్



నర్వ : అసెంబ్లీ ముట్టడిలో భాగంగా శక్రవారం హైదరాబాద్ కు బయలుదేరుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కే.ఎం. మహేందర్‌ను శుక్రవారం హౌస్ అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ అరెస్ట్ లను ఎస్ఎఫ్ఐ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించకుండా వ్యవస్థను నీరుగారుస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే టీచింగ్,నాన్ టీచింగ్ పోస్టులను, పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లను,ఫీజు రియంబర్స్ మెంట్ లను వెంటనే విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు. నిత్యావసర వస్తువుల ధరలకనుకూలంగా హాస్టల్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు.

ఆడపడుచులకు చీరల పంపిణీ



మరికల్ : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం గ్రామ మహిళలక చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నారాయణపేట ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి , జెడ్పీ వైస్ చైర్మన్ గౌని సురేఖ అన్నిరెడ్డి. ఎంపీపీ శ్రీకాళ , ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. యువకులకు క్రికెట్ కిట్టును పంపిణీ చేశారు. అంతకుముందు మరికల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విశ్రాంతి గదిని ఎమ్మెల్యే రాజేందర్ ప్రారంభించారు. గదికి రూ,22 లక్షల అరవై వేలు మంజూరైనట్లు కాంట్రాక్టర్ ఎం. రాజారెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ జెండాను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సునీత, ఎంపీడీవో, మరికల్ గ్రామ సర్పంచ్ గోవర్ధన్, ఎంపీటీసీ సీమ గోపాల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లంబడి తిరుపతయ్య, నాయకులు. కొండారెడ్డి, కోఆర్డినేట్ సభ్యుడు, వీర బసంత్ , సుధాకర్ గౌడ్, వెంకటేష్ గౌడ్, మురళీధర్ రెడ్డి, గొల్ల రాజేష్,, ఎల్ రాములు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

చీరలు, స్పోర్ట్స్ కిట్లు పంపిణీ



ధన్వాడ : ధన్వాడ మండలకేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం నారాయణపేట ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా చీరలు, స్పోర్ట్స్ కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు , సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు బతుకమ్మ చీరలు ప్రతి గ్రామంలో పంపిణీ చేశారు. బీఆర్ఎస్ జెండాను ప్రతి గ్రామంలో ఎగురవేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దామోదర్ రెడ్డి , ఉదయ, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

అనేక సంక్షేమ పథకాలు అమలు : జెడ్పీటీసీ



ఊట్కూర్ : తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్ ప్రభుత్వానికి దక్కుతుందని జెడ్పీటీసీ అశోక్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని చిన్న పొర్ల గ్రామంలోని రైతు వేదిక భవనంలో బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సీఎం కేసీఆర్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని పేర్కొన్నారు. ఎక్కడలేని విధంగా అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత తెలంగాణ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాలి పటేల్ రవీందర్ రెడ్డి, ఎంపీటీసీ రవి ప్రసాద్‌రెడ్డి, ఎంపీడీవో రమేష్ కుమార్, గ్రామ పంచాయత్ కార్యదర్శి వెలుగు శాఖ అధికారులు బీఆర్ఎస్ మండల నాయకులు లక్ష్మారెడ్డి , ఎస్ఎం షకీల్ తదితరులు పాల్గొన్నారు.

ఇండ్లు మంజూరు చేయాలని ధర్నా..



ధన్వాడ : గృహలక్ష్మి పథకం కింద ఇండ్లు మంజూరు చేయాలంటూ మండల కేంద్రంలోని మూడో వార్డు కాలనీవాసులు, మహిళలు సీపీఐ ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట భారీ ఎత్తున ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ నారాయణపేట జిల్లా కార్యవర్గ సభ్యులు పీ. వెంకటేష్ మాట్లాడుతూ మండలకేంద్రంలోని మూడో వార్డులో నిరుపేదలకు ఇల్లు లేవని పేర్కొన్నారు. గతంలో పలుసార్లు దరఖాస్తులు చేసుకున్న అధికారులు ,ప్రజాప్రతినిధులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేదలను గుర్తించి గృహ లక్ష్మీ పథకం కింద ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న డబుల్ బెడ్ రూమ్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో ఎంపీడీవో , తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ సింధుజకు అందజేశారు. ఈ సందర్భంగాతహసీల్దార్ సింధుజ మాట్లాడుతూ దరఖాస్తులను నారాయణపేట కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మమ్మ సంధ్య , కథలమ్మ , ఆశమ్మ, నరసమ్మ, అనురాధమ్మ , శివమ్మ , తిరుమలమ్మ , పద్మమ్మ ఎల్లమ్మ, బాలమ్మ, భాగ్య చెన్నమ్మ, వెంకటమ్మ పాల్గొన్నారు.

జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

– పీవైఎల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు



క్రిష్ణా : మండలకేంద్రంలో ఆదివారం జరిగే పీవైఎల్ ప్రగతిశీల యువజన సంఘం నారాయణపేట జిల్లా 6వ మహాసభలను జయప్రదం చేయాలని పీవైఎల్ అధ్యక్షులు ఈశ్వర్, జిల్లా కార్యదర్శి ఆనంద్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యధిక యువ సంపద కలిగిన దేశం మనదని, కానీ ఆ యువతను సరైన మార్గంలో నడిపించే బాధ్యత పాలకులు విస్మరిం చరాని, యువతను అన్నిరంగాల్లో రాణించేలా అవకాశాలు కల్పించకుండా రాజకీయ నాయకులు పావులుగా వాడుకుంటున్నరాన్నారు. డ్రగ్స్, కొకైన్, గుట్కా, మద్యం లాంటి మత్తు పానీలకు బానిసలుగా మార్చేసి పాలకులపై ప్రశ్నించేవారుగా కాకుండా వారికీ జై కొట్టే విధంగా మలుచుకుం టున్నారన్నారు. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని యువతను సమీకరించి తన శక్తి మేరకు ఉద్యమిస్తుందని అన్నారు. యువకులు, విద్యావంతులు, మేధావులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు మల్లేష్ ,వెంకటేష్, రాజు, నరేష్ పాల్గొన్నారు.

ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్ రాజ్
- ఆశా వర్కర్ల ర్యాలీ, అంబేద్కర్ చౌక్‌లో రాస్తారోకో







ఊట్కూర్ : ఆశావర్కర్ల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్ రాజ్ డిమాండ్ చేశారు. మక్తల్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మెలో భాగంగా శుక్రవారం అంబేద్కర్ చౌరస్తాలో ఆశా వర్కర్లు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు వైద్య సేవలందించే ఆశా కార్యకర్తలకు ఫిక్స్ వేతనం రూ.18 వేలు చెల్లించాలని అన్నారు. ప్రభుత్వ దవఖానాల్లో ప్రసవాల సంఖ్య పెరగడం అంటే ఆశా కార్యకర్తల శ్రమ ఫలితమేనని పేర్కొన్నారు. ప్రజలలో చైతన్యం కలిగించి ప్రభుత్వ ఆసుపత్రికి ప్రజలు వచ్చేటట్టు చేయడంలో ఆశా కార్యకర్తల కృషి ఎంతగానో ఉందని అన్నారు. ఆశా కార్యకర్తలకు ప్రమాద బీమా రూ.5 లక్షలు, ఆశా కార్యకర్తల చేత స్పూటమి డబ్బాలను మోపించే పద్ధతిని మానుకో వాలన్నారు ప్రభుత్వ ఆసుపత్రులలో ఆశా కార్యకర్తలకు వేచి ఉండే గదులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అంతకుముందు మక్తల్ పట్టణంలో ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చౌక్ లో రాస్తారోకో నిర్వహించారు. ప్రభుత్వం ఇప్పటికైనా యూనియన్‌తో చర్చించి వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తే సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల యూనియన్ నాయకురాలు ఇందిరా, స్వప్న, యశోద, అమీనా బేగం, అనురాధ, సుజాత, పార్వతమ్మ, వెంకటమ్మ, జ్యోతి, ఆశా బీ, పద్మ, రాధిక, ఆశమ్మ, రషీత బేగం, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలని..

ఊట్కూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆశా వర్కర్లు రాస్తారోకో నిర్వహించారు. సీఐటీయూ మండల కన్వీనర్ నారాయణ, ఆశాకార్యకర్తలు మాట్లా డుతూ గత 12 రోజుల నుంచి నిరవధిక సమ్మె చేస్తున్న ఇప్పటివరకు ప్రభుత్వం సమస్యలను పరిష్కరించడంలేదని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే తమ న్యాయబద్ధమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

12వ రోజుకు చేరిన ఆశా వర్కర్ల సమ్మె..

మరికల్ : మండలకేంద్రంలో ఆశావర్కర్లు శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుటు చేపపట్టిన సమ్మె శుక్రవారానికి 12వ రోజుకు చేరుకుంది. ఆశావర్కర్ యూనియన్ సభ్యులు మాట్లాడుతూ సమ్మె 12 రోజులు కొనసాగుతున్న అధికారులు, ఎమ్మెల్యే ,ఆశా వర్కర్లను పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే జోక్యం చేసుకొని మా సమస్యలను తీర్చాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగాలుగా గుర్తించాలని, 18 వేల జీతం ఇవ్వాలని, ప్రమాద బీమా రూ.5 లక్షలు ఇవ్వాలన్నారు.మండలంలోని వివిధ గ్రామాల్లో జెండా ఆవిష్కరణకు వచ్చిన ఎమ్మెల్యేకు ఆశావర్కర్లు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు అరుణ, ఆశబి, భాగ్యలక్ష్మి, కవిత, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తల రాస్తారోకో ..

మాకునూర్ : ఆశా కార్యకర్తలకు ఫిక్స్ వేతనం రూ.18000 ఇవ్వాలని కోరుతూ శుక్రవారం మాగనూర్ మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు . సీఐటీయూ జిల్లా కో కన్వీనర్ పుంజనూరు ఆంజనేయులు మాట్లాడారు ఆశా కార్యకర్తల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ జిల్లా కార్యదర్శి గౌరమ్మ , మాగనూరు మండల అధ్యక్షురాలు శాంతమ్మ , అనురాధ , పారిజాత, అనిత , సత్తెమ్మ , పద్మ , పార్వతి, అంజమ్మ , కృష్ణవేణి , అనంతమ్మ సావిత్రమ్మ సుగుణ సుభద్ర నాగమ్మ సీఐటీయూ సీనియర్ నాయకులు భరత్ కుమార్ ,నరేశ్, ఆంజనేయులు , గోవిందు తదితరులు పాల్గొన్నారు.

రేపటి మహాధర్నాను విజయవంతం చేయండి

- ఇథనాల్ కంపెనీ వ్యతిరేక పోరాట కమిటీ ప్రతినిధి ఎం. సుదర్శన్



మరికల్ : రేపటి మహాధర్నాను విజయవంతం చేయాలని ఇథనాల్ కంపెనీ వ్యతిరేక పోరాట కమిటీ ప్రతినిధి ఎం. సుదర్శన్ కోరారు. శుక్రవారం మరికల్ చౌరస్తాలో చిత్తనూరు ఇథనాల్ కంపెనీ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించనున్న మహాధర్నాకు సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇథనాల్ కంపెనీ వ్యతిరేక పోరాట కమిటీ ప్రతినిధి ఎం. సుదర్శన్ మాట్లాడుతూ అక్టో బర్ 8 ఆదివారం చిత్తనూరు ఇథనాల్ కంపెనీ ఎదురుగా ఏక్లాస్పూర్ గేటు వద్ద గత 100 రోజు లుగా నిరవధిక రిలే ధర్నాలు చేస్తున్న అది . కారులు, అధికార పార్టీ నాయకులు, ప్రతిపక్ష నాయ కులు స్పందించకపోవడం సిగ్గుచేటని అన్నారు. ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా హైకోర్టు రిటైర్డ్ జడ్జీ జస్టిస్ బీ. చంద్రకుమార్, రిటైర్డ్ కలెక్టర్ చోల్లేటి ప్రభాకర్, శాస్త్రవేత్త బాబురావు, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ కే వై రత్నం, తదితర మేధావులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొంటారని పేర్కొన్నారు. బాధిత గ్రామాల ప్రజలు రైతులు ,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఆ ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఇథనాల్ కంపెనీ వల్ల మన్నె వాగులో కలుషితమైన నీరు ప్రవహించి లక్షలాదిగా చేపలు జంతు జీవజాలము వర్ణప్రాణులు, బర్లు, గొర్లు, పందులు, జింకలు, నెమళ్లు చనిపోయాయి. ప్రజలు ఆ నీళ్ల తాగి అస్వస్థతకు అనారోగ్యాలకు గురవు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కంపెనీని ఈ ప్రాంతం నుంచి తొలగి ంచాలని పెద్ద ఎత్తున మహాధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోరాట కమిటీ ప్రతినిధులు ఎం సుదర్శన్,కే చక్రవర్తి , మురళి, మహదేవ్, బండారి లక్ష్మయ్య, యు. రామచంద్రయ్య, బండారి మల్లేష్, యు. మధు ,బండారి నరేందర్ బండారి సతీష్ ,బీ. కృష్ణ, దర్శలి, బండారి రామ చంద్రయ్య, మహమ్మద్ అలీ సాబ్, బండారి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

అల్పాహారం ప్రారంభం



నారాయణపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల గ్రౌండ్ స్కూల్‌లో శుక్రవారం సీఎం బ్రేక్ ఫాస్ట్‌ను శుక్రవారం ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే చిన్నారుల్లో తలెత్తే పౌష్టికాహార లోపానికి చెక్ పెట్టాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం సీఎం బ్రేక్ ఫాస్ట్ పేరుతో పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే ఎస్ ఆర్ రెడ్డి తెలిపారు. అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక పాఠశాల చొప్పున మొత్తం119 చోట్ల పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే ఈ పథకం మెనూలో ఏయే టిఫిన్స్ ఉండనున్నాయో అధికారులు అధికారికంగా ప్రకటించారు. బ్రేక్ ఫాస్ట్ విద్యార్థులకు వారం రోజుల పాటు ఏయే రోజు ఏ అల్పాహారం అందిస్తారంటే సోమవారం ఇడ్లీ సాంబార్ లేదా గోధుమ రవ్వ ఉప్మా చట్నీ, మంగళవారం పూరి, ఆలు కుర్మ లేదా టమాటా బాత్ విత్ రవ్వ, చట్నీ, బుధవారం–ఉప్మా, సాంబార్ లేదా కిచిడి, చట్నీ, గురువారం మిల్లెట్ ఇడ్లీ, సాంబార్ లేదా పొంగల్, సాంబార్, శుక్రవారం ఉగ్గాని/ పోహా/మిల్లెట్ ఇడ్లీ, చట్నీ లేదా గోధుమ రవ్వ కిచిడీ, చట్నీ, శనివారం పొంగల్/సాంబార్ లేదా వెజిటబుల్ పొలావ్, రైతా/ఆలు కుర్మ ఉంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

డీటీఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



నారాయణపేట టౌన్ : మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో అక్టోబర్ 15, నుంచి 17 వరకు జరిగే డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్లో శుక్రవారం వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా డీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు హైమావతి, సూర్యచంద్రలు మాట్లాడుతూ డెమోక్రటిక్ టీచర్స్ పెడరేషన్(డిటిఎఫ్) ఏర్పడి 25 సంవత్సరాలు అవుతున్న డీటీఎఫ్ నిరంతరం విద్యా, ఉపాధ్యాయ, ఉద్యోగ సమస్యలపై పోరాడుతునే ఉన్నదని , వివిధ సామాజిక సమస్యలపై డీటీఎఫ్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉన్నదని అన్నారు. విద్యారంగ మౌలిక సమస్యలు పీఆర్సీ, జీవో–317, నూతన జాతీయ విద్యా విదానం వరకు విద్యా, ఉద్యోగ, ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేఖించి ప్రతిపక్షంగా ఏర్పడిందని అన్నారు. నిరంతర పోరాటాల మధ్యలోనే డీటీఎఫ్ 25 ఏండ్లుగా పనిచేస్తున్నదని తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో అన్నపూర్ణ గార్డెన్స్ లో మూడు రోజుల పాటు రాష్ట్ర మహాసభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ, ఆర్థిక, విద్యారంగ, మహిళా సమస్యలు, వ్యవసాయరంగ సమస్యలు, నూతన జాతీయ విద్యా విధానం, కార్పొరేటీకరణ, దళిత, ఆదివాసీ సమస్యలు వంటివాటిపై ఉపన్యాసాలు ఉంటాయని సూచించారు. ఉపాధ్యాయులు,ప్రజాస్వామిక వాదులు, విద్యార్థులు ఈ సభలకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరందాములు, వై.చంద్రశేఖర్, సృజన, స్పందన, పరంజ్యోతి, పీకేఎం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

టెక్ టీమ్ ఆపరేటర్స్, స్టేషన్ రైటర్లకు శిక్షణ



నారాయణపేటటౌన్ : ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు.. డీసీఆర్బీ ఎస్సై సునీత జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ల టెక్ టీమ్ ఆపరేటర్స్, స్టేషన్ రైటర్స్ కి జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ఈ లెర్నింగ్ సెంటర్లో శుక్రవారం ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీఆర్బీ ఎస్ఐ మాట్లాడుతూ తెలంగాణ పోలీస్ శాఖ ఉపయోగించే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై క్షుణ్ణంగా తెలుసుకుని వాటిని సమర్థవంతంగా ఉపయోగించడంలో వివిధ వర్టికల్ అధికారులకు సహకరిస్తూ అవసరమైన సందర్భాల్లో వారికి ఆప్స్ నిర్వహణ విషయంలో శిక్షణ ఇస్తూ సాంకేతికతను వాస్తవిక పరిస్థితులను అనుగుణంగా మరియు ప్రతి వర్టికల్ అధికారి తన విధులను సమర్థవంతంగా నిర్వర్తించడానికి ఉపయోగపడేటట్లుగా వాడటంలో అనుసంధాన కర్తగా ఉండాలని అన్నారు. అంతేకాకుండా వివిధ స్థాయిలలో సాంకేతిక సమస్యలను తొలి దశలోనే గుర్తించి పరిష్కరిస్తూ స్టేషన్కు చెందిన నేర సమాచారాన్ని సీసీటీఎన్ఎస్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, సాంకేతికంగా నూతన విషయాలను తెలుసుకొని ప్రభావంతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. నూతన సాంకేతిక విషయాల పై శిక్షణ ద్వారా ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన విషయాలను అధికారులకు ఆన్లైన్లో పంపాలని, పోలీస్ స్టేషన్ కు సంబంధించిన ముఖ్య విషయాలను, చేపట్టే కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో పొందుపరచాలని, వాటిని పెండింగ్ లో లేకుండా చూడాలని , ఏవైనా ఫిర్యాదులు ఉంటే ఎస్‌హెచ్ ఓ దృష్టికి తీసుకెళ్లాలని పేర్కొన్నారు. అన్ని నేరాలు, యాక్సిడెంట్స్, సీసీటీవీ , ల్యాండ్ మార్క్స్ అన్ని జియో ట్యాగ్ ద్వారా ఎప్పటికప్పుడు క్రైమ్ మ్యాపింగ్ లో అప్డేట్ అవుతున్నాయా లేదా అనేది చూడాలని, విధుల నిర్వహణలో ఏర్పడే సందేహాలు ,అవలంబించాల్సిన విధానాలను అమలుపై జిల్లా పరిధిలోని ఐటీ కోర్ టీం సహాయం తీసుకుని విధులు సక్రమంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని పోలీస్ స్టేషన్లోని టెక్ టీం ఆపరేటర్స్, స్టేషన్ రైటర్స్, ఐటీ కోర్ టీమ్ శ్రీనివాసులు, ఎండీ సాబేర్, శ్రీజ, రమేశ్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు. .

మాజీ సీఎం చంద్రబాబు సతీమణిని కలిసిన టీడీపీ నాయకులు

నారాయణపేటటౌన్ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి , టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరిని శుక్రవారం మహబూబ్‌నగర్ పార్లమెంటు నియోజకవర్గం ఉపాధ్యక్షులు , నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం కందెన్ పల్లి గ్రామ ఉపసర్పంచ్ రాములు యాదవ్ ఏపీలోని రాజమండ్రిలో మర్యాదపూర్వకంగా కలిసినట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేయడం సరైనది కాదని అన్నారు. చంద్రబాబు నాయుడు అరెస్టు పట్ల తెలుగు ప్రజలు అండగా ఉంటారని అన్నారు. చంద్రబాబు నాయుడి సతీమణి నారా భువనేశ్వరి కి టీడీపీ నాయకులు అండగా ఉంటారని, త్వరలో జైలు నుంచి బయటికి నిర్దోషిగా వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



కానిస్టేబుల్‌గా ఎంపికైన తిర్మన్‌దాస్ చంద్రశేఖర్ గౌడ్‌కు సన్మానం



వెల్దండ : వెల్దండ మండలంలోని కొట్ర గ్రామానికి చెందిన తిరుమన్‌దాస్ చంద్రశేఖర్ గౌడ్ ఇటీవల వెలువడిన కానిస్టేబుల్ ఫలితాలను ప్రతిభ కనబరిచి ఉద్యోగ సంపాదించారు. గ్రామ గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పోలీస్ ఉద్యోగ సాధించిన చంద్రశేఖర్ గౌడ్ , అతని తల్లిదండ్రులు బాల నర్సమ్మ, నాగయ్య గౌడ్ లను గౌడ సంఘం నాయకులు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంక్షేమ సంఘం తాలూకా ఉపాధ్యక్షుడు నాగరాజు గౌడ్, కొట్ర గౌడ సంఘం గ్రామ అధ్యక్షుడు ఉడుతల అల్లాజీ గౌడ్, మండల నాయకుడు అయిల్ల నాగేష్ గౌడ్ ,గ్రామ మహిళా అధ్యక్షురాలు చిట్టి లక్ష్మమ్మ , యాదమ్మ, దశరథం గౌడ్, వెంకట్ నారాయణ గౌడ్, గట్టు వెంకటయ్య గౌడ్, బాలస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అధ్యక్షుడిగా క్యామ మల్లేష్



వంగూరు : నియామక బీసీ యువజన సంఘం నాగర్ కర్నూల్ అధ్యక్షునిగా వంగూరు మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన క్యామ మల్లేష్ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస గౌడ్ నియమించడం జరిగింది అని తెలిపారు. ఈ సందర్భంగా క్యామ మల్లేష్ మాట్లాడుతూ నమ్మకాన్ని వమ్ము చేయకుండా బీసీ సంఘాల కోసం అహర్నిశలు కష్టపడుతూ ముందంజలో ఉండే విధంగా కృషి చేస్తానని అన్నారు . నాకు సహకరించిన బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గొడుగు మహేష్ యాదవ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్ బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్ బీసీ జన సైన్యం రాష్ట్ర అధ్యక్షులు సింగం నగేష్ గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. త్వరలోనే నాగర్ కర్నూల్ జిల్లా లో పర్యటించి గ్రామ కమిటీలు, మండల కమిటీలు, ఏర్పాటు చేసి బీసీలను చైతన్యం చేస్తానన్నారు.రాష్ట్రంలో బీసీలకు జరుగుతున్న అన్యాయాలపైన పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.